RNI NO. TELTEL/2021/81092
Published from Jagtial
Email: prajamantalu@gmail.com



# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక
సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 350 వెల - రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com
శనివారం 13, మే 2023
Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## పేపర్ లీకేజీ కేసులో 8 మందికి ఊరట



- బెయిల్ మంజూరు చేసిన నాంపల్లి కోర్టు

హైదరాబాద్,మే12(ప్రజా మంటలు) : టీఎస్‌పీఎస్సీ పేపర్ లీక్ కేసులో మరో 8మందికి నాంపల్లి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. 50వేల పూచీకత్తులు రెండు సమ ర్పించాలని ఆదేశించింది. పోలీసు విచారణకు సహకరించాలని, నిర్దేశిరచిన తేదీల్లో సిట్ అధికారుల ఎదుట హాజరుకావాలని ఆదేశించింది. నీలేష్ నాయక్, కెతావత్ శ్రీనివాస్, రాజేందర్ నాయక్‌తో పాటు మరో ఐదుగురికి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఇదే కేసులో రేణుక రాథోడ్‌కు నాంపల్లి కోర్టు షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసింది. రూ.50వేల పూచీకత్తు, పాస్ పోర్టు సమర్పించాలని.. ప్రతి సోమ, బుధ, శుక్రవారాల్లో సిట్ ఎదుట హాజరు కావాలని కోర్టు రేణుకను ఆదేశించింది. చంచల్‌గూడ మహిళా జైలులో రిమాండ్‌లో ఉన్న రేణుక గురువారం సాయంత్రం బెయిల్‌పై విడుదలయ్యారు.



## అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయే

- ముందు కర్నాటక..తరవాత తెలంగాణ
- రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- రాహుల్ సిప్లింగ్‌జ్‌కు పదిలక్షల నజరానా ప్రకటన

హైదరాబాద్,మే12(ప్రజా మంటలు) : కర్నాటకలో తరవాత తెలంగాణలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయేనని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. దక్షిణాది నుంచి మళ్లీ కాంగ్రెస్ ప్రభంజనం ప్రారంభం కాబోతున్నదని అన్నారు. కొత్త సంవత్సరంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. శు క్రవారం సికింద్రాబాద్, బోయిన్‌పల్లిలో రాజీవ్ గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటిటేషన్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మీడియాతో మాట్లాడుతూ దేశానికి టెక్నాలజీని అందించింది రాజీవ్ గాంధీయేనన్నారు. తెలంగాణ యువతలో మేధో సంపత్తిని బయటికి తెచ్చేందుకు క్విజ్ ఏర్పాటు చేశారని, పేద కుటుంబం నుంచి వచ్చి ఆస్కార్ అందుకున్న రాహుల్ సిప్లిగంజ్‌ను ప్రభుత్వం గ్రహించకుండా చిన్నచూపు చూసి ఎటువంటి స్వాగతం పలకలేదని విమర్శించారు. టీవీలో ఆస్కార్ అవార్డులు చూడటం తప్ప, ఆస్కార్ అవార్డ్ అందుకున్న వారు తెలుగులో లేరని రేవంత్ అన్నారు. ఆస్కార్ అవార్డ్ అందుకున్న రాహుల్ సిప్లిగంజ్ కు కాంగ్రెస్ తరపున రేవంత్ రూ. 10 లక్షల నజరానా ప్రకటించారు. క్విజ్‌లో బహు మతులు గెలుపొందిన


మిగతా... 2లో

# నేడు కర్నాటక ఎన్నికల ఫలితాలు

- కౌంటింగ్‌కు భారీగా ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం
- ఉదయం 8 నుంచి కౌంటింగ్ మొదలు
- మధ్యాహ్నానికి తేలనున్న ట్రెండ్
- తమ విధానాలు నచ్చేవారితో పొత్తు అన్న కుమారస్వామి

బెంగళూరు,మే12(ప్రజా మంటలు) : కర్ణాటక శాసన సభ ఎన్నికల్లో ప్రజాతీర్పు ఎవరివైపు అన్నది నేడు తేల నుంది. 10న జరిగిన పోలింగ్‌కు సంబంధించిన కౌంటింగ్ శని వారం ప్రారంభం కానుంది. ఈ మేరకు ఎన్నికల సంఘం విస్తృతంగా ఏర్పాట్లు చేసింది. ఉదయం 8గంటల కు కౌంటింగ్ ప్రారంభం కానుంది. రౌండ్లవారీగా ఫలితా లను ఎప్పటికప్పుడు ప్రకటించనున్నారు. మొత్తం 224 స్థానా లకు ఒకే దఫాలో కర్ణాటక అసెంబ్లీకి ఎన్నికలను కేంద్ర ఎన్నికల సంఘం 10న బుధవారం నిర్వహించింది. మొత్తం 5 కోట్ల మంది ఎవరికి ఓటు వేశారనేది కర్ణాటక రాజ కీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. అధికారులు


మిగతా... 2లో






## అధికారంపై ఎవరిధీమా వారిదే..!

- కర్నాటక ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠ
- నిర్ణయాత్మక పాత్ర పోషిస్తామన్న జెడిఎస్
- పూర్తి మెజార్టీ సాధిస్తామన్న సిఎం బసవరాజ్ బొమ్మై



బెంగళూరు,మే12(ప్రజా మంటలు) : కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ఉత్కంఠ నెలకొంది. శనివారం ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో ఎన్నికల్లో ఎవరు గెలుస్తారన్న విషయంపై అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మే 10న కర్ణాటకలోని 224 నియోజకవర్గాలకు ఎలక్షన్స్ జరగగా.. అదే రోజులు కొన్ని ఎగ్జిట్ పోల్ ఏజెన్సీలు ఫలితాల అంచనాలను విడుదలచేశాయి. ఈ ఎగ్జిట్ పోల్స్ లో కొన్ని ఏజెన్సీలు హంగ్ ఏర్పడుతుందని చెప్పగా.. హెచ్‌డి కుమార స్వామికి చెందిన జనతాదళ్ (సెక్యులర్) కీలక పాత్ర పోషించడంతో కాంగ్రెస్‌కు స్వల్ప ప్రయోజనం చేకూరు తుందని మరికొన్ని ఏజెన్సీలు సూచిస్తున్నాయి. ఈ సారి జరిగిన ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్, మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడ జేడీ (ఎస్) మధ్య త్రిముఖ పోటీ నెలకొంది.

రాష్ట్రవ్యాప్తంగా 36 కేంద్రాల్లో ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం కానుంది, మధ్యాహ్నం నాటికి ఫలితంపై స్పష్టమైన సమాచారం వెలువడే అవకాశం ఉందని ఎన్నికల సంఘం అధికారులు భావిస్తున్నారు. ఇక ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ఎక్కడా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేకించి కౌంటింగ్ కేంద్రాలు, చుట్టుపక్కల ప్రాంతాల్లో పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఫలితాలు వెలువడిన తర్వాత ప్రభుత్వ ఏర్పాటులో తాము ఏ పార్టీకి మద్దతివ్వాలో ఇప్పటికే నిర్ణయించుకున్నామని జనతాదళ్ (సెక్యులర్) జాతీయ అధికార ప్రతినిధి తన్వీర్ అహ్మద్ తెలిపారు. 'ఎవరితో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనేది ఇప్పటికే నిర్ణయించు కున్నామని.. తగిన సమయం వచ్చినప్పుడు ప్రజలకు తెలియజేస్తాం' అని ఆయన తెలియజేశారు. ఇంతకుముందు జేడీ(ఎస్) సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 14నెలల్లోనే విఫలమై.. బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఆ సమయంలో బిజెపి నేత యడియూరప్ప సీఎంగా ఉండగా.. ఆ తర్వాత బసవరాజు బొమ్మై సీఎంగా కొనసాగారు. అయితే కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయానికి ధోకా

మిగతా... 2లో



## బాధ్యతలు స్వీకరించిన సోమేశ్ కుమార్

సచివాలయంలో ఛాంబర్‌లో బాధ్యత స్వీకరణ

హైదరాబాద్,మే12(ప్రజా మంటలు) : ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రధాన సలహాదారుగా నియమితులైన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి సోమేశ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు.

మిగతా... 2లో



## ధాన్యం సేకరణకు మరింత గడువు

- రబీలో 15 లక్షల పారాబాయిల్డ్ రైస్ సేకరణ
- ఎఫ్‌సిఐని ఆదేశిస్తూ తెలంగాణకు కేంద్రం అనుమతి
- రా రైస్ సేకరణ గడువు 31 వరకు పెంచిన కేంద్రం
- వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

2లో



## ప్రగతిభవన్ వేదికగా భూదందాలు...

- ధరణి పోర్టల్‌తో కొత్తగా భూ సమస్యలు
- పథకం ప్రాకారం గులాబీ నేతల ఆక్రమణలు
- ప్రగతిభవన్ వేదికగా పెద్ద ఎత్తున భూదందాలు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరోపణలు

హైదరాబాద్,మే12(ప్రజా మంటలు) : ధరణి పోర్టల్ తెచ్చింది ప్రజల కోసం కాదని..గులాబీ లీడర్ల భూ దందా కోసమేనని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. ధరణి పోర్టల్ వచ్చాక కొత్త భూ సమస్యలు పుట్టుకుని వచ్చాయన్నారు. ఇదంతా ఓ పథకం ప్రకారం భూములు కాజేసే ప్రక్రియ అని మండిపడ్డారు. లక్షలాది మంది రైతులు ధరణి పోర్టల్‌తో ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. న్యాయం కోసం రైతులు కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తోందన్నారు. ధరణితో దళారులు రెచ్చిపోతు న్నారని.. దీనిని అడ్డంపెట్టుకుని బీఆర్‌ఎస్ లీడర్లు పైరవీలు చేస్తున్నారని ఆరోపించారు.ధరణి పోర్టల్ తో ల్యాండ్ వివాదాలు పెరిగాయని అన్నారు. ధరణి పోర్టల్ లో పలు క్యాటగిరిల కింద వచ్చిన దాదాపు 10 లక్షల దరఖాస్తులు అధికారుల వద్ద పెండింగ్ లో ఉన్నాయని చెప్పారు. పాస్ పుస్తకాల్లో నమోదైన తప్పులను సరిదిద్దు కోవడానికి ధరణిలో ఎలాంటి ఆప్షన్ లేదని విమర్శించారు. ధరణిలో నిముషాల్లోనే మ్యూటేషన్ జరుగుతుందని.. పారదర్శకంగా ఉంటుందని అవినీతి ఉండదని సీఎం చెప్పిండు కానీ క్షేత్రస్థాయిలో దానికి విరుద్ధంగా ఉందన్నారు. న్యాయబద్ధమైన ల్యాండ్‌ను రాత్రికి రాత్రే ప్రొహిబిటరీ ల్యాండ్ గా రికార్డ్ చేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని కిషన్ రెడ్డి ఆరోపించారు. ప్రభుత్వమే భూ ఆక్రమణలకు పాల్పడుతోందని.. ప్రగతి భవన్ కేంద్రంగా సెటిల్ మెంట్ జరుగుతోందని ఆరోపించారు. ధరణి ముసుగులో బీఆర్‌ఎస్ లీడర్లు భూ దందాకు పాల్పడుతున్నారని విమర్శించారు. ధరణి భూ సమస్యల పరిష్కారం కోసమని ప్రభుత్వం చెప్పింది కానీ.. గులాబీ నాయకుల కోసమని

## ప్రజానాడి




## కర్నాటక ఎన్నికల్లో ఇవిఎంలపై అసత్య ప్రచారాలు

- కాంగ్రెస్ ఆరోపణలను తిప్పికొట్టిన కేంద్ర ఎన్నికల సంఘం

న్యూఢిల్లీ,మే12(ప్రజా మంటలు) : ఈ నెల 10వ తేదీన జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఉపయోగించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు ఈవీఎంలుగతంలో దక్షిణాఫ్రికాలో వాడారని ఆరోపించిన కాంగ్రెస్ వ్యాఖ్యలను భారత ఎన్నికల సంఘం తోసిపుచ్చింది. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసే 'పుకార్లను' నమ్మవద్దని, ఆరోపణలను బహిర్గతం చేయాలని ఎన్నికల సంఘం కాంగ్రెస్‌ను కోరింది. దక్షిణాఫ్రికాలో వినియోగించిన ఈవీఎంలను కర్ణాటక ఎన్నికల్లో వాడారంటూ కాంగ్రెస్ ఎంపీ, కర్ణాటక ఇన్‌ఛార్జ్ జనరల్ సెక్రటరీ రణదీప్ సింగ్ సూర్జేవాలా మే 8వ తేదీన ఈసీకి లేఖ రాశారు. కాంగ్రెస్ ఎంపీ రాసిన లేఖపై ఈసీ సమాధాన మిచ్చింది. దక్షిణా ఫ్రికాకు ఈవీఎంలను ఎప్పుడూ పంపలేదని ఈసీ స్పష్టం చేసింది. ఏ దేశం నుంచి కూడా ఈవీఎంలను దిగుమతి చేసుకోలేదని ఈసీ పేర్కొంది. దక్షిణాఫ్రికా ఈవీఎం




యంత్రాలను ఉపయోగించ లేదని తెలిపింది. కర్ణాటక ఎన్నికల్లో ఉపయోగించిన ఈవీఎంలను ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్) తయారు చేసిందని, ఈ విషయం కాంగ్రెస్‌కు ప్రత్యేకంగా తెలుసని ఈసీ పేర్కొంది.

## ధాన్యానికి సరిపడా గోదాంలు

- చలపర్తిలో 10వేల మెట్రిక్ టన్నుల గోదామ్
- పంట నష్టపోయిన రైతులకు 40కోట్లు మంజూరు
- మంత్రి నిరంజన్ రెడ్డి వెల్లడి



వరంగల్,మే12(ప్రజా మంటలు) : ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా అమలు చేస్తున్న రైతుబంధు పథకంతో చేనుచెలక పచ్చగా మారాయని వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. రైతుబంధుతో రైతుల జీవితాల్లో భరోసా నింపిందని అన్నారు. వరంగల్ జిల్లా చలపర్తిలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ నిధులతో నిర్మించిన 10వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదామ్‌ను మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో కలిసి నిరంజన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాటా డుతూ వడగళ్ల వాన కారణంగా పంట నష్టపోయిన రైతులందరిని ఆదుకునేందకు నర్సంపేట నియోజక వర్గానికి రూ.40కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. దేశంలో ఎక్కడాలేని విధంగా అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులకు రూ.10వేల చొప్పున పరిహారం ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమేనన్నారు. పండిన పంటకు సరిపడా గోదాములు ఉన్నాయన్నారు. గతంలో 36లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములు మాత్రమే ఉండేవని.. తొమ్మిదేళ్లలో 74లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యానికి పెంచినట్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి మారుమూల పల్లె ప్రాంతంలో రైతు భూముల

# కర్నాటక ఫలితాలపై తెలంగాణాలో ఆసక్తి

**అక్కడ బిజెపి ఓడితే తెలంగాణలో ప్రభావం**

**కెసిఆర్ మరింత దూకుడు పెంచే అవకాశం**

న్యూఢిల్లీ,మే12 (ప్రజా మంటలు) : కర్నాకటలో కాంగ్రెస్ గెలిస్తే..తెలంగాణలో కెసిఆర్ మరింత దూకుడు పెంచుతారు. బిజెపిని చీల్చి చెండాడే ప్రయత్నాలను మరింత ముమ్మరం చేస్తారు. అందుకే బిజెపి కర్నాటకలో ఎలాంటి ఫలితాలు సాధిస్తుందో అన్న ఉత్కంఠలో ఇప్పుడు బిఆర్ఎస్ ఉంది. బిజెపిని ప్రజల సమస్యలతోనే ఎదుర్కోవాలన్న నిర్ణయినికి వచ్చారు. కర్నాటక ఫలితాలపై తెలంగణాలో ఆసక్తి పెరగానికి అదే కారణం. అక్కడ బిజెపి ఓడితే తెలంగాణలో ప్రభావం ఖచ్చింతంగా ఉంటుంది. కెసిఆర్ మరింత దూకుడు పెంచే అవకాశం కూడా ఉంది. అయితే భారతీయ జనతా పార్టీకి ఒక సైద్ధాంతిక భూమిక ఉన్నది. పద్ధతి ప్రకారం అది తన సిద్ధాంతాన్ని జనంలోకి చొచుకునిపోయేలా చేస్తున్నది. కాంగ్రెస్ వారసత్వాన్నీ, సిద్ధాంతాన్నీ, ఆ పార్టీ నేతలను చరిత్ర పుటల్లోంచి తొలగించి తన సిద్ధాంతాన్ని, భావ జాలాన్ని ప్రవేశ పెట్టేందుకు బిజెపి పకడ్బందీగా పనిచేస్తోంది. కాంగ్రెస్ పార్టీకి ఓటు బ్యాంకు అయిన దళితులు, ఆదివాసీలను తన వైపుకు తిప్పుకునేందుకు, ఓబీసీలను ఆకర్షించేందుకు బిజెపి పద్ధతి ప్రకారం ప్రయత్నిస్తోంది. అదే ఇప్పుడు కాంగ్రెస్‌ను పూర్తిగా దెబ్బతీసి బిజెపిని బలపడేలా చేస్తోంది. కరిమింగిన వెలగపండులా కాంగ్రెస్ డొల్లగా మారినా ఈ



నిజాన్ని గుర్తించడం లేదు. ప్రతి రాష్ట్రంలోనూ పలుకుబడిగల వివిధ వర్గాల నేతలు బిజెపిలో చేరేందుకు ఉత్సుకత ప్రదర్శిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ కానీ, ఆ పార్టీతో కలిసి పనిచేసే శక్తులు కానీ ఒక ప్రత్యామ్నాయ రాజకీయ సిద్ధాంతాన్ని పటిష్ఠం చేసుకుని దాన్ని జనంలో ఉధృతంగా ప్రవేశపెట్టనంతవరకూ ఆ పార్టీకి ఊపు వచ్చే అవకాశాలు లేవు. బిజెపికున్న భావజాలాన్ని మార్చలేరు. తెలంగాణలో కేసిఆర్‌కు మించిన రాజకీయజ్ఞానం ఎవరికీ లేకున్నా ..బిఆర్ఎస్‌ను ఢీకొనే సాహసం చేస్తూ సాగుతున్నారు. ఎంతటి వారినైనా సైద్ధాంతికంగా దెబ్బకొట్టగల ఘనులు వారు. బహుశా తన పథకాలు, విధానాలను జనంలోకి బాగా తీసుకువెళ్లేందుకు, భవిష్యత్‌లో జాతీయ స్థాయిలో ఒక నెట్‌వర్క్ కోసం ప్రశాంత్ కిషోర్‌ను కెసిఆర్ ఆదరించినా..కెసిఆర్ వ్యూహాల ముందు పికె పెద్దగా పనికిరారనే చెప్పాలి. అంబేడ్కర్, మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి, పివి నరసింహారావు వంటి నేతల్ని బిజెపి సొంతం చేసుకుని జనంలో వారి గురించి చెబుతున్నా కాంగ్రెస్ పార్టీ నిశ్చేష్టగా చూస్తున్నది. తన మార్కు దేశభక్తిని బిజెపి జనంలోకి ప్రవేశపెడుతున్నా నివ్వెరపోయి చూస్తున్నదే తప్ప చెప్పుకోవడానికి పెద్దగా స్పందించడం లేదు. ఈ క్రమంలోనే తెలంగాణలో పెద్ద ఎత్తున ప్రచారకార్యక్రమాలు బిజెపి సాగిస్తోంది. కెసిఆర్‌ను అదేపనిగా విమర్శింస్తోంది.

తెలంగాణకు ఏం చేశారంటే చెప్పడానికి పెద్దగా ఏమీ లేదు. అయినా అంతా తమ చలవే అన్నచందంగా బిజెపినేతలు ప్రచారం గుప్పిస్తున్నారు. ఈ క్రమంలో బిజెపిని ఎదుర్కో వడంలో కెసిఆర్‌తో పాటు కవిత,కెటిఆర్‌లు బాగా పనిచేస్తున్నారు. బిజెపిని చీల్చి చెండాడుతున్నారు. తమ విమర్శలతో నిలదీస్తున్నారు. అయినా వీరికి సమాధానం చెప్పకుండా పోవడం బిజెపి అలవాటు చేసుకుంది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణపై చూపుతున్న వివక్షపై సమాధానం చెప్పాలని కేంద్రమంత్రి అమిత్ షాను ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. తెలంగాణ బిడ్డలకు కేంద్రం ఏమిచ్చిందో బెబుతారా అంటూ వివిధ అంశాలపై ప్రశ్నించారు. తెలంగాణకు కేంద్రం నుంచి రావాల్సిన రూ.3 వేల కోట్లకు పైగా ఉన్న ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్ల బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారని హరీష్ రావు నిలదీశారు. వెనుకబడి ప్రాంతాల అభివృద్ధి గ్రాంటు రూ.1350 కోట్లు, జీఎస్టీ పరిహారం రూ.2247 కోట్ల జీఎస్టీ పరిహారం సంగతేమిటని ప్రశ్నించారు. గత తొమ్మిదేండ్లలో తెలంగాణకు ఒక్క ఐఐటీ, ఐఐఎం, ఐఐఎస్ఈఆర్, ట్రిపుల్ ఐటీ, ఎన్ఐడీ, మెడికల్ కాలేజీలు, నవోదయ పాఠశాలలు ఇవ్వడంలో కేంద్ర ప్రభుత్వం ఎందుకు విఫలమైందో తెలంగాణ బిడ్డలకు వివరించాలని డిమాండ్ చేశారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథకు రూ.24 వేల కోట్లు ఇవ్వాలన్న నీతి ఆయోగ్ సిఫార్సును కేంద్ర ప్రభుత్వం ఎందుకు విస్మరించిందో చెప్పాలని కోరారు. కర్ణాటకలోని ఎగువ భద్ర నీటిపారుదల ప్రాజెక్టుకు, కెన్ బెత్వా నదుల అనుసంధాన ప్రాజెక్టుకు జాతీయ ప్రాజెక్టు హోదా కల్పించి, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా నిరాకరించడం కేందప్రభుత్వం కపటత్వం కాదా? అంటూ హరీష్ రావు నిదీస్తున్నారు. అంతేకాదు బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పెరిగిన నిరుద్యోగం, మతపరమైన అల్లర్లపై, భారత్‌ను అత్యంత ఖరీదైన ఇంధనం, ఎల్‌పీజీని విక్రయించడంలో అగ్రగామి దేశంగా మార్చడంపై, ఆకాశాన్ని తాకుతున్న ద్రవ్యోల్బనంపై మీ సమాధానం ఏమిటని కేంద్రాన్ని, మోడీని కెటిఆర్ ఎప్పటికప్పుడు నిలదీస్తూనే ఉన్నారు.

---

## అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయే

**మొదటిపేజీ తరువాయి..**

వారికి ప్రియాంక గాంధీ చేతుల మీదుగా ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ జరుగుతుందని ప్రకటించారు. ప్రపంచ ప్రఖ్యాత ఆస్కార్ అవార్డును గెలుచుకున్న 'నాటు



నాటు' పాట పాడిన తెలంగాణ యువకుడు రాహుల్ సిప్లిగంజ్‌కు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నజరానా ప్రకటించారు. రాహుల్ కు రూ.10 లక్షల నగదు బహుమతిని ప్రకటించారు. రాజీవ్ గాంధీ ఆన్ లైన్ క్విజ్ కాంపిటేషన్ ప్రోగ్రామ్ ప్రారంభానికి రాహుల్ సిప్లిగంజ్ ముఖ్య అతిథిగా వచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి.. తెలంగాణ యువతలో మేధో సంపత్తిని బయటికి తెచ్చేందుకు ఈ క్విజ్ ఏర్పాటు చేశారని చెప్పారు. ఈ ప్రోగ్రాం ప్రారం భానికి రాహుల్ అతిథిగా వచ్చారని, జూన్ 2న జరిగే క్విజ్ ప్రోగ్రాంలో బహుమతులు ఇవ్వడానికి ప్రియాంక గాంధీ వస్తారని చెప్పారు. ఆ రోజు రాహుల్ సిప్లిగంజ్‌కు పెద్ద ఎత్తున సన్మానం చేస్తామని చెప్పారు. ఇవాళ రాహుల్ సిప్లిగంజ్ వచ్చినప్పుడు ఏర్పాట్లు చేయకపోవడం బాధాకరమని అన్నారు. పేద కుటుంబం నుంచి సినీ పరిశ్రమకు వచ్చి ఆస్కార్ అవార్డు గెలుచుకునే స్థాయికి వెళ్లిన రాహుల్ సిప్లిగంజ్‌ను రాష్ట్ర ప్రభుత్వం సన్మానిస్తుందని అను కున్నానని అన్నారు. కానీ సన్మానం చేయకుండా



నిరాశకు గురిచేసిందని అన్నారు. రాహుల్ గాంధీకి కాంగ్రెస్ పార్టీ తరపున 10 లక్షల రూపాయల నగదు బహుమతిని ఇస్తామని ప్రకటించారు. కొత్త సంవత్సరం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని, అధికారంలోకి రాగానే రాహుల్ సిప్లిగంజ్ కు రూ.కోటి రూపాయల నగదు బహుమతి అందజేస్తా మని చెప్పారు. ఆర్టిస్టులను సన్మానించుకోవాల్సిన అవ సరం ఉందని చెప్పారు. టీవీలో ఆస్కార్ అవా ర్డులు చూడటం తప్ప, ఆస్కార్ అవార్డ్ అందుకున్న వారు తెలుగులో లేరని రేవంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో రేవంత్ రెడ్డితోపాటు రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రే, కాంగ్రెస్ యూత్ వింగ్ అధ్యక్షుడు బల్మూరు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

---

## అధికారంపై ఎవరిధీమా వారిదే..!

**మొదటిపేజీ తరువాయి..**

లేదని ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై అన్నారు. ముఖ్య మంత్రి ఎవరనేది శాసనసభాపక్షం నిర్ణయిస్తుం దన్నారు. రాష్ట్రంలో హంగ్ అసెంబ్లీ వస్తుందంటూ ఎగ్జిట్ పోల్స్ జోస్యాన్ని ఆయన కొట్టివేశారు. హంగ్ అసెంబ్లీకి అవకాశమే లేదు. మేము సునాయాసంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం. ఎన్నికల ఫలితాలు వెలువడే రోజు 141 సీట్లు గెలుచుకుంటామనే ఆనం దంలో ఆయనను (డీకే శివకుమార్) ఉండనీయండి. బీజేపీ శాసనసభా పక్షం సమావేశంలో సీఎం ఎవరనేది నిర్ణయిస్తారని బొమ్మై శుక్రవారంనాడు మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. బీజేపీ ఎప్పుడూ ఆపరేషన్ లోటస్‌కు పాల్పడలేదని, అపవిత్ర కూటమికి పాల్పడింది కాంగ్రెస్సే నని మరో ప్రశ్నకు సమాధానంగా బొమ్మై చెప్పారు. ఎవరితో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేసేదీ తాము నిర్ణయిస్తామని జేడీఎస్ చెబుతుండటంపై అడిగినప్పుడు, గతంలోనూ తాను కింగ్‌మేకర్ కాదని, కింగ్ అని కుమారస్వామి చెప్పారని, ఎవరి అంచనాలు వారికి ఉంటాయని అన్నారు.

---

## సలహాలు తీసుకోని వారికి సలహాదారులా..?

**తెలంగాణ డబ్బులతో లక్షల జీతం ఇచ్చి మేపుతారా**

**సోమేశ్ నియామకంపై మండిపడ్డ షర్మిల**

హైదరాబాద్,మే12(ప్రజా మంటలు): చెవిటోని ముందు శంఖం ఊదినట్లు.. సలహాలు తీసుకోనోడికి సలహా దారులు ఎందుకో? అని వైఎస్ షర్మిల



ప్రశ్నించారు. నియంత నిర్ణయాలతో కేసీఆర్ తెలంగాణను భ్రష్టు పట్టించాడు. ఒంటెద్దు పోకడతో తెలంగాణను సర్వనాశనం చేశాడు. ప్రజల గోస వినే కమిషన్లకు ఆఫీసర్లు లేరు కానీ దొరకు దోచిపెట్టే సలహాదా రులను పక్కనచేర్చుకున్నాడని నిప్పులు చెరిగారు. తెలంగాణ బిడ్డలకు ఉద్యోగాలు లేవు కానీ పక్కరాష్ట్రాల వారికి లక్షలు జీతమిచ్చి మేపుతున్నాడు. తెలంగాణ ప్రజల సొమ్ముతో జీతాలు తీసుకుంటూ కేసీఆర్‌కు, బీఆర్ఎస్ పార్టీకి పని చేస్తున్నారు సోమేష్ కుమార్ లాంటి సలహాదారులు రుణమాఫీ అమలు చేయమని సలహా ఇచ్చేవాళ్లా? లక్షా 91వేల ఉద్యోగాలు భర్తీ చేయమని సలహా ఇచ్చేవాళ్లా? పేదలకు ఇండ్లు కట్టి ఇవ్వమని సలహా ఇచ్చేవాళ్లా? రైతుబీమా అమలు చేయమని సలహా ఇచ్చేవాళ్లా? పోడు పట్టాలు, నిరుద్యోగ భృతి ఇవ్వమని సలహా ఇచ్చేవాళ్లా? ఇచ్చేవాళ్లు అయితే వీళ్ళు ఎందుకు ఇవ్వలేదు? చంద్రశేఖర్ రావు ఎందుకు పట్టించుకోలేదు? సమా ధానం చెప్పండని సీఎంను వైయస్ షర్మిళ నిలదీసారు. అకాల వర్షాలకు వడ్లు మొలకెత్తి ఓ కౌలు రైతన్న ప్రాణం పోయిందని, చనిపోతానని ముందే చెప్పినా కూడా ఆదుకోని అసమర్థ ప్రభుత్వం చంద్రశేఖర్ రావుదని షర్మిళ విరుచుకుపడ్డారు. కండ్లు ఉన్నా చూడలేని, చెవులు ఉన్నా వినలేని ప్రభుత్వమిదని, రైతుల ఓట్లు కావాలి కానీ రైతుల బాధలు మాత్రం వద్దా అని నిలదీసారు. తొమ్మిదేళ్లలో తొమ్మిది వేల మంది రైతులను బలి తీసుకున్నారని సీఎంపై షర్మిళ ఆగ్రహం వ్యక్తం చేసారు.

---

## పంచాయితీ కార్యదర్శుల సమ్మెలో విషాదం

**పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సోని**

వరంగల్,మే12(ప్రజా మంటలు) : వరంగల్ జిల్లాలో దారుణం జరిగింది. ఖానాపూర్ మండల్ రంగాపురంలో జూనియర్ పంచాయతీ సెక్రెటరీ రంగు సోనీ ఆత్మహత్యచేసుకుంది.రంగాపురం కార్యాలయంలో పురుగుల మందు తాగిన ఆమెను చికిత్స కోసం ఆసుపత్రికి తీసుకెళ్తుండగా దారిలోనే మృతి చెందింది. గత కొన్ని రోజులుగా తమను రెగ్యులరైజ్ చేయాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మె చేస్తున్న సంగతి తెలిసిందే. రెండుమూడు రోజుల క్రితం జూనియర్ పంచాయతీ సెక్రటరీలు అందరూ విధుల్లోకి తప్పనిసరిగా రావాలని ప్రభుత్వం ఆదేశించినప్పటి నుంచి ఆమె విధుల్లో చేరింది.సోని ఆత్మహత్య ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఆమె ఆత్మహత్యకు కుటుంబ కలహాలే కారణమా లేక ఇతర కారణాలు ఉన్నాయా అనే కోణంలో విచారిస్తున్నారు పోలీసులు.

## బాధ్యతలు స్వీకరించిన సోమేశ్ కుమార్

**మొదటిపేజీ తరువాయి..**

శుక్రవారం ఉదయం సచివాలయంలో తనకు కేటాయించిన చాంబర్‌లో ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది సోమేశ్ కుమార్‌కు అభినందనలు తెలిపారు. మాజీ ప్రధాన కార్యదర్శి అయిన సోమేశ్ కుమార్‌ను ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారుగా నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీచేసిన విషయం తెలిసిందే. మూడేండ్ల పాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. సోమేశ్‌కుమార్ 1989 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అనంతపురం కలెక్టర్ సహా వివిధ హోదాల్లో పని చేశారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత జీహెచ్ఎంసీ కమిషనర్‌గా సేవలందించారు. ఆ తర్వాత గిరిజన సంక్షేమ ప్రధాన కార్యదర్శిగా, 2016లో ఆబ్కారీ శాఖ ముఖ్యకార్యదర్శిగా పనిచేశారు. అనంతరం రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పదోన్నతి పొందారు. 2019లో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియామకమయ్యారు. ఈ ఏడాది జనవరిలో హైకోర్టు ఏపీ కేడర్‌కు చెందిన అధికారిగా పేర్కొంటూ తీర్పు చెప్పింది. ఆ తర్వాత డీవోపీటీ ఏపీకి బదిలీ చేసింది. ఆ తర్వాత సోమేశ్‌కుమార్ స్వచ్ఛంద పదవీ విరమణకు దరఖాస్తు చేసుకున్నారు.

## నేడు కర్నాటక ఎన్నికల ఫలితాలు

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్ర వ్యాప్తంగా 58, 545 పోలింగ్ బూత్ లు ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 2,615 మంది అభ్యర్థులు తమ లక్ పరీక్షించుకున్నారు. 70 శాతానికి నమోదయినట్లుగా తెలుస్తోంది. కర్ణాటక మొత్తం ఒకే ఫేజ్‌లో ఎన్నికలు జరిగాయి. ఎక్కడా హింసాత్మక ఘటనలు చోటు చేసుకోలేదు. చెదురుమదురు ఘటనలు మినహా అంతా ప్రశాంతంగా జరిగాయి. ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా కూడా భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎవరికీ మెజార్టీ రాదని స్పష్టంగాఎగ్జిట్ పోల్స్ ఫలితాలు చెప్తుండటంతో 'కింగ్‌మేకర్' జేడీఎస్ తదుపరి ప్రభుత్వ ఏర్పాటు కోసం తన వంతు పాత్ర పోషించేందుకు సిద్ధమవుతోంది. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలతో చర్చలు జరిపేందుకు సిద్ధమేనని ప్రకటించింది. మే 10న జరిగిన ఎన్నికల ఓట్ల లెక్కింపు శనివారం జరగనుండటంతో ఆ రెండు ప్రధాన పార్టీల్లోనూ కొత్త ఆశలు చిగురించేలా చేసింది. కాంగ్రెస్ కాస్త ముందంజలో ఉంటుందని ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు చెప్పినప్పటికీ, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన 113 మంది ఎమ్మెల్యేల మద్దతు రాకపోవచ్చునని చెప్తున్నాయి. అయితే జేడీఎస్ కు 30 కన్నా తక్కువ స్థానాలు లభిస్తాయని చెప్తున్నాయి. అంటే తదుపరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే అటు కాంగ్రెస్ అయినా, ఇటు బీజేపీ అయినా తప్పనిసరిగా జేడీఎస్‌ను మచ్చిక చేసుకోక తప్పదు. ఈ నేపథ్యంలో జేడీఎస్ అగ్ర నేత, కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డీ కుమార స్వామి సింగపూర్ వెళ్లే ముందు ఓ వార్తా పత్రికతో మాట్లాడారు. జేడీఎస్ కనీసం 50 స్థానాల్లో గెలుస్తుందని నేను ఇప్పటికీ ధీమాగా ఉన్నాను. నా మాటలకు అంగీకారం తెలిపే పార్టీతో పొత్తు పెట్టుకోవడానికి నేను సిద్ధంగా ఉన్నానని అన్నారు. జేడీఎస్ వ్యవస్థాపకుడు, మాజీ ప్రధాన మంత్రి హెచ్‌డీ దేవె గౌడ ఇటీవల మాట్లాడుతూ, కాంగ్రెస్‌తో జేడీఎస్ కలిసే ప్రసక్తే లేదన్నారు. 2018లో జరిగిన శాసన సభ ఎన్నికల్లో బీజేపీ ఏకైక అతి పెద్ద పార్టీగా ఉన్నప్పటికీ, కాంగ్రెస్, జేడీఎస్ కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. అయితే ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేయడంతో ఓ సంవత్సరం తర్వాత ఆ ప్రభుత్వం కుప్పకూలింది.

ఈ ఎన్నికల్లో జేడీఎస్ 'కింగ్' అవుతుందని కుమార స్వామి మే 10న చెప్పారు. ఆయన తన ఓటు హక్కును వినియోగించుకున్న తర్వాత మాట్లాడుతూ, జేడీఎస్ అభ్యర్థులను ఆశీర్వదించాలని ఓటర్లను కోరుతున్నానని చెప్పారు. తమ పార్టీ 'కింగ్' కాబోతోందన్నారు. అంటే తనకు ముఖ్యమంత్రి పదవిని ఇచ్చే పార్టీతోనే పొత్తు పెట్టుకుంటామనే సంకేతాలను ఆయన తాజాగా పంపించారు. 2006లో బీజేపీ మద్దతుతో కుమార స్వామి ముఖ్యమంత్రి పదవిని అలంకరించారు. అయితే బీజేపీ నేత శోభ కరంద్లజే ఇటీవల మాట్లాడుతూ, తమకు పొత్తులు పెట్టుకోవలసిన అవసరం రాదని, తమకే సొంతంగా ఆధిక్యత లభిస్తుందని చెప్పారు. కానీ కాంగ్రెస్, బీజేపీ తమతో సంప్రదింపులు జరుపుతున్నాయని, సరైన సమయంలో ప్రకటిస్తామని జేడీఎస్ అధికార ప్రతినిధి తన్వీర్ అహ్మద్ చెప్తున్నారు. జేడీఎస్‌ను కాంగ్రెస్ సంప్రదించలేదని కాంగ్రెస్ నేత డీకే శివ కుమార్ మాటలనుబట్టి అర్థమవుతోంది. శివ కుమార్ గురువారం మాట్లాడుతూ, తమకు 150కి పైగా స్థానాలు లభిస్తాయని, జేడీఎస్‌తో పొత్తు పెట్టుకునే అవకాశాలు లేవని చెప్పారు.

---

## ప్రగతిభవన్ వేదికగా భూదందాలు....

**మొదటిపేజీ తరువాయి..**

తేలిపోయిందన్నారు కిషన్ రెడ్డి. ప్రజల భూములను ధరణి పేరుతో మధ్య దళారులు, పాలక పార్టీ నాయ కులు కొట్టేస్తున్నారని చెప్పారు కిషన్ రెడ్డి. బ్రోకర్లను పెంచి పోషించడానికే ధరణి పోర్టల్ అని కోర్టులు కూడా చెప్పాయన్నారు. ధరణిలో సమ్యలు లేకుంటే క్యాబినెట్ సబ్ కమిటీ ఎందుకు వేశారని ప్రశ్నించారు కిషన్ రెడ్డి. క్యాబినెట్ సబ్ కమిటీ రిపోర్ట్ ఇచ్చిందా? ఆ రిపోర్టులో ఏ ముందో బయటపెట్టాల న్నారు. అసలు ధరణిలో భూ సమస్యలపై ఎన్ని ఫిర్యా దులు వచ్చాయో... ఎన్ని పరిష్కరించారో ప్రభుత్వం బయట పెట్టాలని డిమాండ్ చేశారు.

---

## ధాన్యం సేకరణకు మరింత గడువు

- **రబీలో 15 లక్షల పారాబాయిల్డ్ రైస్ సేకరణ**
- **ఎఫ్‌సిఐని ఆదేశిస్తూ తెలంగాణకు కేంద్రం అనుమతి**
- **రా రైస్ సేకరణ గడువు 31 వరకు పెంచిన కేంద్రం**
- **వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

హైదరాబాద్,మే12(ప్రజా మంటలు) : తెలంగాణ రైతులకు కేంద్రం శుభవార్త చెప్పింది. 2021-22 రబీ పంట కాలానికి 15 లక్షల మెట్రిక్ టన్నుల పారాబాయిల్డ్ రైస్‌ను తెలంగాణ రైతుల నుంచి సేకరించాలని నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాసిన లేఖకు వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి పీయూష్ గోయల్ స్పందించారు. 2021-22 (రబీ), 2022-23 (ఖరీఫ్) పంట కాలాలకు సంబంధించి మొత్తం 13.73 లక్షల మెట్రిక్ టన్నుల పారా బాయిల్డ్ రైస్ సేకరణకు, లక్ష్యానికి తగినట్లుగా మిగిలిన బియ్యాన్ని రా రైస్ రూపంలో నిర్దేశించిన గడువులోపు ఎఫ్‌సీఐకు అందజేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి అనుమతినిస్తూ నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ రైతులను దృష్టిలో ఉంచుకుని 2021-22 రబీ కాలానికి రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్‌సీఐకి బియ్యం అందించటానికి ఉన్న గడువును ఇప్పటికే పలుమార్లు పెంచినప్పటికీ ఫలితం లేదని, చివరగా మరో అవకాశం ఇవ్వమని తాను చేసిన విజ్ఞప్తి మేరకు గడువును ఈనెల 31కి పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటించారు. కనీస మద్దతు ధర చెల్లించి తెలంగాణ రాష్ట్రం నుంచి కేంద్ర ప్రభు త్వం అత్యధిక మొత్తంలో బియ్యాన్ని సేకరిస్తోందని చెప్పారు. పెరుగుతున్న సేకరణకు అనుగుణంగా మిల్లింగ్ సామర్థ్యాన్ని పెంచుకోవాలని పదేపదే చెబుతున్నా ఆ దిశగా చర్యలు చేపట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమవుతోందని కిషన్‌రెడ్డి విమర్శించారు. కేంద్రప్రభుత్వం అనేకసార్లు గడువు పెంచినా, గత సంవత్సరం రబీ పంట కాలానికి సంబంధించిన బియ్యాన్ని ఈ సంవత్సరం రబీ పంటకాలం పూర్తయినా అందించలేకపోవడమే ఇందుకు నిదర్శనమన్నారు. వీటికి తోడు అక్కడక్కడ కొంతమంది మిల్లర్లు అడ్డదారిన స్లప చేస్తున్న రీసైకిల్డ్ బియ్యాన్ని అరికట్టడంలో కూడా తెలంగాణ ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆయన ఆరోపించారు. కనీసం ఇకనైనా రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని సమయానికి ధాన్యాన్ని సేకరించి, అందుకు తగినట్టు-గా మిల్లింగ్ సామర్థ్యాన్ని పెంచుకుని, రీసైకిల్డ్ బియ్యం సరఫ రాను అరికట్టి ఒప్పందం మేరకు ఎఫ్‌సీఐకి సకాలంలో బియ్యాన్ని అందించడంలో నిర్దిష్ట ప్రణాళికను రూపొందిం చుకొని రైతుల సంక్షేమానికి కృషి చేయాలని కిషన్‌రెడ్డి తెలంగాణ సర్కారుకు సూచించారు. ధాన్యం కొనుగోలు విషయంలో చాలా కాలంగా తెలంగాణ ప్రభుత్వం ,కేంద్రం మధ్య వివాదం ఏర్పడుతోంది. కేంద్రం ధాన్యం కొనుగోలు చేయనంటోందని అందుకే తాము కూడా రైతుల వద్ద కొనుగోలు చేయడం లేదని గతంలో తెలంగాణ సర్కార్ ప్రకటించడం వివాదాస్పదమయింది. అయితే ప్రతి గింజనూ కేంద్రం కొనుగోలు చేస్తోందని బీజేపీ నేతలు చెబుతున్నారు. ఈ వివాదానికి ఇప్పటికీ ముగింపు లేదు. అయితే ఈ సారి కేంద్రంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తెలంగాణ ప్రభుత్వం ధాన్యం సేకరణ చేస్తోంది.

---

## ధాన్యానికి సరిపడా గోదాంలు

**మొదటిపేజీ తరువాయి..**

విలువ గణనీయంగా పెరిగాయ న్నారు. రైతుబంధు, రైతుబీమా పథకాల గొప్పదనం అంతర్జాతీయ స్థాయిలో మారుమోగు తున్నదన్నారు. అకాల వర్షంతో నష్టపోయిన ప్రతి రైతుకు రాష్ట్ర నిధులతో రూ.10వేల నష్ట పరిహారం అందిస్తున్నామన్నారు. రూ.65వేలకోట్లు రైతుబంధుకు రూ.5వేలకోట్లు రైతుబీమాకు అందించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు ఒక వ్యవసాయరంగంపైనే రూ.4.50 లక్షలు కోట్లు, సాగునీటి రంగంపై రూ.1.59లక్షల కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు. మక్కల కొనుగోలు కోసం రూ.10వేల కోట్లు ఖర్చు చేశామని వివరించారు. దేశంలోని ఏ రాష్ట్రం ఈ విధంగా ఖర్చు చేయలేదని, వ్యవసాయ యాంత్రికీకరణ కోసం తప్పకుండా కృషి చేస్తామన్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లా డుతూ తెలంగాణ ఏర్పాటు అనంతరం మారుమూల గ్రామానికి సైతం సాగు, తాగునీరు అందుతుం దన్నారు. తెలంగాణ రైతులకు అందుతున్న పథకాలు నేడు అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. తడిసిన వడ్లను కూడా కొనాలని సీఎం కేసీఆర్ ఆదేశించారన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

---

## రూరల్ ఎస్సై అనిల్ సస్పెన్షన్

**ప్రభుత్వ తీరుకు నిరసనగా నేడు జగిత్యాల బంద్**

జగిత్యాల,మే12(ప్రజా మంటలు) : జగిత్యాల జిల్లా జగిత్యాల రూరల్ ఎస్సై అనిల్ సస్పెన్షన్‌ను ఎత్తి వేయాలని కోరుతూ శనివారం జిల్లా కేంద్రం బంద్‌కు విశ్వహిందూ పరిషత్ , భజరంగ్‌దళ్ నాయకులు పిలుపు నిచ్చారు. బంద్‌కు సంబంధించి నాయకులు ప్రత్యేక కరపత్రాన్ని శుక్రవారం విడుదల చేశారు. ఆర్టీసీ బస్సులో బలహీనవర్గానికి చెందిన ఒక హిందూ మహిళ మీద దాడి చేసి, దానికి మతం రంగు పులుముతూ, ఆ మహిళ భర్త అయిన ఎస్సై మీద ఎంఐఎం పార్టీ కక్ష సాధింపులకు నిరసనగా బంద్‌కు పిలుపునిస్తున్నట్లు వారు కరపత్రంలో పేర్కొనారు. ఆర్టీసీ బస్సులో జరిగిన ఘటనలో ఒక వర్గం వారి ఆరోపణలు మాత్రమే పరిగణనలోకి తీసుకుని బస్సు డ్రైవర్, కండక్టర్, తోటి ప్రయాణికులను విచారించ కుండా ఒక వర్గం వారి ఒత్తిళ్లకు, ఎంఐఎం (ఓఎట) బ్లాక్ మెయిల్ రాజకీయాలకు బయపడి ఎస్సైని సస్పెండ్ చేయడం తగదన్నారు. వెంటనే సస్పెన్షన్‌ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ జగిత్యాల శాఖ నాయకులు ప్రత్యేక కరపత్రాన్ని విడుదల చేశారు. అయితే ఈ కరపత్రం సోషల్ మీడియాలో వైరల్ కాగా పలువురు తమ సెల్ ఫోన్లలో ఉన్న వాట్సాఫ్ స్టేటల్‌లో పెట్టి ఎస్సైకి మద్దతు పలుకుతున్నారు.

## ప్రైవేటు డిగ్రీ కళాశాలల నూతన కార్యవర్గం

**జిల్లా అధ్యక్షులుగా ఏ. మల్లికార్జున రెడ్డి, కార్యదర్శిగా రాజు కెంగర్ల**

**జనగామ మే 12 (ప్రజామంటలు):** జనగామ జిల్లా పరిధిలో గల ప్రైవేటు డిగ్రీ కళాశాలల నూతన కార్యవర్గాన్ని జిల్లా గౌరవాధ్యక్షులు సిహెచ్ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులుగా ఏలూరి మల్లికార్జున రెడ్డి (ప్రిన్సిపల్, ఏకశిల డిగ్రీ కళాశాల), ఉపాధ్యక్షులుగా బుక్కరాజు (డైరెక్టర్ గాయత్రి



డిగ్రీ కళాశాల), జనరల్ సెక్రెటరీగా రాజు కెంగర్ల (ప్రిన్సిపల్, ఎస్.ఆర్.ఆర్. డిగ్రీ కళాశాల), జాయింట్ సెక్రెటరీగా యాదండ్ల పరశురాములు (డైరెక్టర్, సాహితి డిగ్రీ కళాశాల), కోశాధికారిగా కొండేటి రాజిరెడ్డి (ప్రిన్సిపల్, అరబిందో డిగ్రీ కళాశాల), ఈసీ మెంబర్లుగా ఉపేందర్, నాగరాజు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గా దరిపల్లి శివకుమార్, ప్రిన్సిపాల్ సాహితి డిగ్రీ కళాశాల వారు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని కళాశాల యాజమాన్యం సభ్యులు నాగరాజు, నరసయ్య, జీవన్ కూమార్, పరమేశ్వర్ అభినందించారు.

## కంటి వెలుగు క్యాంపుల లక్ష్యం పూర్తి చేసిన డాక్టర్స్

**అభినందించిన కలెక్టర్**

**జనగామ మే 12 (ప్రజామంటలు):** జనగామ కలెక్టర్ చాంబర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన కంటి వెలుగు క్యాంపు లో పాల్గొన్న డాక్టర్స్ ను కలక్టర్ సి. హెచ్. శివలింగయ్య శుక్రవారం అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత




ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ దశ కంటి వెలుగు కార్యక్రమాన్ని జనగామ పట్టణంలో రెండు క్యాంప్ల ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని అందులో 30 వార్డుల లక్ష్యం (74) రోజుల్లో పూర్తి చేసి కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన క్యాంపు డాక్టర్ను సంబంధిత సిబ్బందిని ఆయన ఘనంగా సత్కరించారు స్థానిక వార్డు కౌన్సిలర్ బోట్ల శ్రీనివాస్, సహకారంతో వార్డులోని అందరికీ కంటి వెలుగు కార్యక్రమం ద్వారా కంటి పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి కళ్లద్దాలను పంపిణీ చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ప్రశాంత్, స్థానిక వార్డు కౌన్సిలర్ బొట్ల శ్రీనివాస్, క్యాంపు డాక్టర్, దేవి, తదితరులు ఉన్నారు.

## టెన్త్ క్లాస్ ఇబ్రహీంపట్నం మండల టాపర్లు శ్రీ వైష్ణవి, మనుశ్రీ

**అభినందించిన ఎంపిపి జాజాల భీమేశ్వరి**

**ఇబ్రహీంపట్నం మే 12 (ప్రజామంటలు):** మండలంలో 10వ తరగతి లో మండల మొదటి టాపర్ గా మండల కేంద్రానికి చెందిన తిరునగిరి శ్రీ వైష్ణవి, ఇబ్రహీంపట్నం మోడల్ స్కూల్ లో చదివిన విద్యార్థినికి 9.7 గ్రేడ్తో మొదటి టాపర్గా నిలిచింది. అలాగే



మండల సెకండ్ టాపర్ గా తిమ్మాపూర్ గ్రామానికి చెందిన గోదురు హైస్కూల్ లో చదివిన విద్యార్థి నేరెళ్ల మనుశ్రీ విద్యార్థినికి 9.5 గ్రేడుతో సెకండ్ టాప్ టాపర్గా నిలిచింది. వీళ్ళిద్దరికీ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జాజాల భీమేశ్వరి వారిని అభినందించి, సత్కరించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.... భవిష్యత్తులో ఉన్నత విద్యలో మంచిగా రాణించాలని సమాజానికి ఉపయోగపడే చదువులో ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, నాయకులు జాజాల జగన్ రావు, దో%శీ%తుల తుక్కరం, యుడిసి రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




జనగామ డిస్ట్రిక్ట్ హాస్పిటల్, ఎంసిహెచ్ హాస్పిటల్ లో ఇంటర్నేషనల్ నర్సింగ్ డే సెలబ్రేషన్స్. పాల్గొన్న నర్సింగ్ సూపర్డెంట్ ఇందిరా, స్వరూప రాణి వాక్కులా ఉమాదేవి, సిస్టర్ సెలెస్టినా. ప్రభుత్వం జీవో ప్రకారం నర్సెస్ ను నర్సింగ్ ఆఫీసర్ గా ఉచ్చరించాలని నిర్ణయం.

## కొత్తకొండలో నేత్రపర్వంగా వాసవి మాత విగ్రహ ప్రతిష్ఠాపన

- **తోగుట పీఠాధిపతి మాధవానంద సరస్వతి కరకమలములచే ప్రతిష్ట**
- **అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సతీష్ కుమార్**

**భీమదేవరపల్లి మే 12 (ప్రజామంటలు):** మండలంలోని కొత్తకొండ వీరభద్ర స్వామి క్షేత్ర ఆర్య వైశ్య వాసవి నిత్య అన్నదాన సత్ర సంఘం ఆధ్వర్యంలో వాసవి కన్యకా పరమేశ్వరి విగ్రహ ప్రతిష్టను తోగుట పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి స్వామి కర కమలములచే నేత్రపర్వంగా గురువారం



నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా వాసవి కన్యకా పరమేశ్వరి విగ్రహ ప్రతిష్టలో గత మూడు రోజులుగా వేద బ్రాహ్మణులచే స్థిర ప్రతిష్ట మహోత్సవం, ప్రయాణిక దీక్షతో 102 వైశ్య గోత్రం లచే ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ వేడుకలకు గురువారం హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆర్య వైశ్య నిత్యాన్నదాన సత్ర సంఘం అధ్యక్షులు అంచూరి సదానందం, కమిటీ సభ్యులు ఎమ్మెల్యే సతీష్ కుమార్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనిత రమేష్ యాదవ్, జెడ్పిటిసి వంగ రవి, సర్పంచ్ దూడల ప్రమీల సంపత్, ఎంపీటీసీ యాటపోలు రాజమణి శ్రీనివాస్, వీరభద్ర స్వామి దేవాలయ చైర్మన్ మాడిశెట్టి కుమారస్వామి, దేవాలయ కార్య నిర్వహణ అధికారి కిషన్ రావు, తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ, రాష్ట్ర యువజన సంఘం చైర్మన్ ఇరుకుల్ల రామకృష్ణ, గుండ్ల మల్లికార్జున్, మాజీ మేయర్ గుండ ప్రకాష్ రావు, మున్సిపల్ చైర్మన్ జమున లింగయ్య , హుజురాబాద్ మునిసిపల్ చైర్మన్ గాదే రాధిక, శ్రీనివాస్, మొగులపల్లి ఉపేందర్, తెలంగాణ టూరిజం శాఖ మాజీ చైర్మన్



ఉప్పుల శ్రీనివాస్ గుప్తా, నాయకులు జన్నపరెడ్డి సురేందర్ రెడ్డి, కొత్తకొండ ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్ర సంఘం ఉపాధ్యక్షులు గౌరిశెట్టి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఎలగందుల బుచ్చయ్య, సంయుక్త కార్యదర్శి గౌరిశెట్టి రాజన్న, కోశాధికారి సంపత్ కుమార్, డైరెక్టర్లు దోక్షపెల్లి రాజు, అంచురి వెంకన్న, వెంకటరాజం, భూపతి వీరన్న, కటకం శ్రీనివాస్, అయిత రవీందర్, మంచూరి లక్ష్మీనారాయణ, అశోక్, గుండా లక్ష్మయ్య, కాసం రమేష్ తదితరులతో పాటు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

### ఎస్.సి రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత సాధించే లక్ష్యంగా

## మహోత్తర ఉద్యమానికి సిద్ధం

**జనగామ మే 12 (ప్రజామంటలు):** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత సాధించడం కోసం ఉద్యమానికి ప్రతి ఒక్కర్ని చైతన్య పరుస్తూ ఉధృతం చేస్తామని ఎం.ఎస్. పి పార్టీ జనగామ జిల్లా ఇంచార్జ్ ఇనుముల నర్సయ్య మాదిగ అన్నారు. మహాజన సోషలిస్ట్ పార్టీ జాతీయ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు టార్గెట్ 50 డేస్ గో టు విలేజ్ కార్యక్రమంలో భాగంగా దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి గ్రామంలో ఎం.ఎస్.పి, ఎం.ఆర్.పి.ఎస్. సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఎం.ఎస్.పి. పార్టీ మండల ఇన్చార్జి పడమటింటి నరసింహ మాదిగ అధ్యక్షత వహించగా పార్టీ జిల్లా ఇంచార్జ్ ఇనుముల నర్సయ్య మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ....ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత సాధన కోసం గత 29 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ అలుపెరుగని పోరాటం చేస్తున్నామని అన్నారు. ఎస్సీ లో ఉండే 59 కులాలకు న్యాయం జరగాలంటే విద్య ఉద్యోగ రాజకీయ రంగాల్లో సమానమైన వాట దక్కాలంటే ఎస్సీ వర్గీకరణ జరిగినప్పుడే మాదిగలు, ఉప కులాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. వర్గీకరణ సాధించుకునే ఈ చివరి సమయంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయడం కోసం ప్రతి ఊర్లో ప్రతి మండలంలో చైతన్య సదస్సులు జరుపుతూ ప్రజల్ని విద్యార్థులను చైతన్య పరుస్తూ ఉద్యమాన్ని మరింత శక్తివంతంగా చేస్తామని మాదిగ, ఉపకులాల విద్యార్థులు ప్రజలు, అలాగే సామాజిక న్యాయం కోరుకునే ప్రతి ఒక్కరు కలిసి రావాలని పిలుపునిచ్చారు. బిజెపి పార్టీ తెలంగాణలో అధికారంలోకి రావాలన్న అత్యధిక జనాభాగా గలిగిన మాదిగల ఏకైక డిమాండ్ ఎస్సీ వర్గీకరణ చేసినప్పుడే అధికారంలోకి రానికి అవకాశం ఉంటది కానీ వర్గీకరణ చేయకుండా విస్మరిస్తే తెలంగాణలో




బిజెపి పార్టీ అధికారంలోకి రావడం అంటే అది పగటి కలలుగానే మిగిలిపోతాయని, త్వరగా వర్గీకరణ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.పి. పార్టీ నాయకులు సురేష్ మహాజన్, కొంగరి రాములు, జోగు మల్లయ్య, ప్రవీణ్, పాలడుగు ప్రశాంత్, బత్తిని రాజు, రాపాక సంతు, ఎం.ఆర్.పి.ఎస్. నాయకులు జోగు మల్లయ్య ,మేద యాదగిరి, మహేష్, క్రాంతి, రాజు, రాపాక ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన నాయీబ్రాహ్మణ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

- **గుంజపడుగు హరిప్రసాద్**

**చిగురుమామిడి మే 12 (ప్రజామంటలు):** ఇటీవల పదవ తరగతి, మరియు ఫలితాలలో కరీంనగర్ జిల్లాకు సంబంధించిన విద్యార్థులు 10. జీపీఏ, 9 జీపీఏ తో అత్యుత్తమ ఫలితాలు సాధించిన నాయీబ్రాహ్మణ విద్యార్థిని విద్యార్థులకు తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రోత్సాహకర ప్రతిభా పురస్కారాలు మరియు వారిని కష్టపడి చదివించిన వారి తల్లిదండ్రులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతోందని, కావున కరీంనగర్ జిల్లాలో ఉండే నాయీబ్రాహ్మణ విద్యార్థిని, విద్యార్థులు ప్రభుత్వ ఉపాధ్యాయులు



అయిన గర్శకుర్తి నర్సయ్య 9440684602 సెల్ నెంబర్ కు సంప్రదించి 15-05-2023 లోపు మీ వివరాలు తెలుపగలరని తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజపడుగు హరిప్రసాద్ లు అన్నారు. దీని వలన విద్యార్థిలలో మరియు కష్టపడి చదివిస్తున్న వారి తల్లిదండ్రులలో నూతన ఉత్సాహం. సంఘం ఆధ్వర్యంలో చేయడం ద్వారా మంచి ప్రోత్సాహం వస్తుందని ఇదివరకు కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో ఇటువంటి పురస్కారాలు ఇవ్వలేదని ఇది తొలి ప్రయత్నంగా భావిస్తున్నారని ఈ అవకాశాన్ని కరీంనగర్ జిల్లా నాయీబ్రాహ్మణులు వినియోగించుకోవాలని గుంజపడుగు హరిప్రసాద్ లు అన్నారు.

## శ్రీనిధి ఇంజనీరింగ్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

- **ఏబీవీపీ నాయకులు మాడవేణి సునీల్ డిమాండ్**

**కోరుట్ల టౌన్ మే 13 (ప్రజామంటలు):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కోరుట్ల శాఖ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాడవేని సునీల్ మాట్లాడుతూ.... గురునానక్ మరియు శ్రీనిధి ఇంజనీరింగ్ కళాశాలలు నిబంధనలను తుంగలో తొక్కుతూ యూనివర్సిటీ పేరుతోనే అడ్మిషన్లు నిర్వహిస్తున్న ఆ కళాశాలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి పరిషత్ ఉద్యమం చేస్తున్న సందర్భంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీని ఏసిపి శివ మారుతి మరియు సి.ఐ. నారాయణరెడ్డి తీవ్రంగా కొట్టడం జరిగింది. దీన్ని ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తుంది. రాష్ట్రంలో పోలీసులు అరాచక పాలనను ప్రోత్సహిస్తున్నారని ఒక మహిళ అని కూడా చూడకుండా ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి నీ కొట్టడం ఎంతవరకు సమంజసమని ఇట్లాంటి చర్యలకు తావివ్వకుండా చూసుకోవాల్సిన పోలీసులే ఈరోజు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ప్రభుత్వానికి తొత్తులుగా మారిన ఏసిపి మరియు సి.ఐ. ల పైన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ



కార్యక్రమంలో జోన్ రీఛార్జ్ పవన్, సంజీవ్, మణిదీప్, పవన్, నవదీప్ తదితరులు పాల్గొన్నారు

## దుకాణాలపై మున్సిపల్ అధికారుల ఆకస్మిక తనిఖీలు

**కోరుట్ల టౌన్ మే 13 (ప్రజామంటలు):** మునిసిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలో ఉన్న కిరాణా దుకాణాలు, ప్లాస్టిక్ ఏజెన్సీలను మరియు ఇతర షాపులలో మునిసిపల్ అధికారులు శు



క్రవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. దుకాణాలు తనిఖీ చేసి వారి వద్ద ఉన్న ప్లాస్టిక్ బ్యాగులను స్వాధీనం చేసుకొని దుకాణదారులకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా మునిసిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్ వారితో మాట్లాడుతూ ప్లాస్టిక్ బ్యాగులు వాడ వద్దని వాటివల్ల పర్యావరణానికి ముప్పు కలుగుతుందని కావున బట్ట సంచులను వాడాలని అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ ఆకు అంజయ్య, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నర్సుల సేవలు వెలకట్టలేనివి

**ప్రాణాలను ఫణంగా పెట్టి సేవలు అందించారు**

**వారి సేవా గుణం అభినందనీయం**

**హుజురాబాద్ మే 12 (ప్రజామంటలు):** రోగులకు సేవలు అందించడంలో నర్సుల సేవలు వెలకట్టలేనివి అని పట్టణంలోని శ్రీరామ పాలి క్లినిక్ లోని డాక్టర్ ఎఫ్‌డి పస్తం. జనరల్ ఫిజీషియన్,



స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ నందిత రెడ్డి అన్నారు. శుక్రవారం నర్సుల దినోత్సవంను పురస్కరించుకొని నర్సులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కరోనా సమయంలో కరోనా సోకిన పేషెంట్లను వారి కుటుంబ సభ్యులు కూడా దగ్గరికి రాని సమయంలో నర్సులు వారి ప్రాణాలను ఫణంగా పెట్టి సేవలు అందించడం, వారి సేవా గుణం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ పాలి క్లినిక్ యాజమాన్యం, ముస్కె శ్రీనివాస్, నంబి భరణి కుమార్, నర్సులు అనూష, రజిత, శ్వేత, అంకిత, దీపిక, పాటు సిబ్బంది రాజేష్, రాజు, పవన్, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ ఆసుపత్రిలో నర్సింగ్ డే వేడుకలు

**నర్సుల పితామహురాలు ఫ్లోరెన్స్ నైటింగేల్**

**సికింద్రాబాద్ మే 12 (ప్రజామంటలు):** గాంధీ ఆసుపత్రిలో శుక్రవారం ఇంటర్నేషనల్ నర్సింగ్ డే వేడుకలను నిర్వహించారు. మెయిన్ బిల్డింగ్ లో నిర్వహించిన కార్యక్రమంలో నర్సుల పితామహురాలు ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్ర పటానికి పూలమాలలు వేసిన ఆసుపత్రి సూపరిం



టెండెంట్ ప్రొ. ఎం. రాజారావు నివాళులు అర్పించారు. వైద్య రంగంలో నర్సుల పాత్ర ఎంతో గొప్పదని, కుటుంబసభ్యులతో సమానంగా పేషంట్లకు సపర్యలు చేసే నర్సింగ్ లు గత కరోనా పాండమిక్ లో చేసిన సేవలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ ముగ్గు వద్ద క్యాండిల్స్ వెలిగించిన నర్సులు తాము వృత్తి నిబద్ధతతో పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో నర్సింగ్ సూపరింటెండెంట్ మంగమ్మ, ఆర్ఎంవో డా. వెంకటరమణ, శశికళ, అమృత, దయానిధి, సునీత, మోహన్ రావు, చంద్రకళ, ఫ్లోరెన్స్ స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు.

## మాస్త్రో కాలేజీ విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్

**కోరుట్ల టౌన్ మే 13 (ప్రజామంటలు):** ఇటీవల వచ్చిన ఇంటర్ ఫలితాలలో కోరట్ల పట్టణం లో ని మాస్త్రో జూనియర్ కళాశాల విద్యార్థిని చిలువేరి రష్మిత ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో



992/1000, మార్కులు పొంది రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచినందున మరియు ఆడెపు దీప్తి నందన సీఈసీ ద్వితీయ సంవత్సరంలో 983/1000 మార్కులు సాధించి జగిత్యాల జిల్లా ప్రథమ స్థానంలో ఉన్నందున ఇద్దరిని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా మరియు ఇంటర్మీడియట్ నోడల్ అధికారి బి. నారాయణ అభినందించి సన్మానించారు. కళాశాల కరస్పాండెంట్ ఆకుల రాజేష్, కలెక్టర్, నోడల్ అధికార్లకు కృతజ్ఞతలు తెలిపారు.

## కారుబీభత్సం: హోటల్ ధ్వంసం

హైదరాబాద్,మే12(ప్రజా మంటలు) : వనస్థలిపురం సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీలో ఓ కారు బీభత్సం సృష్టించింది. వేగంగా వచ్చిన కారు.. బైక్ పై వెళ్తున్న వ్యక్తిని ఢీకొని పక్కనే ఉన్న హోటల్ లోకి దూసుకెళ్లింది. దీంతో హోటల్ పూర్తిగా ధ్వంసం అయ్యింది. ఈ ఘటనలో బైక్ పై వెళ్తున్న వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో.. స్థానికులు అతడిని హాస్పిటల్ తరలించారు. ఈ ప్రమాద దృశ్యాలు అక్కడ ఉన్న సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయి. ప్రమాదం జరిగిన సమయంలో కారు.. దాదాపు 150 కిలోమీటర్ల వేగంతో ఉన్నట్లు స్పీడోమీటర్ చూపిస్తోంది.

## కానిస్టేబుల్ కిరాతకం

### భార్యను కత్తితో కోసి.. చంపివేత

హైదరాబాద్,మే12(ప్రజా మంటలు) : వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌతమి నగర్‌లో దారుణ సంఘటన చోటుచేసుకుంది. కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కుంచపు రాజ్ కుమార్ అనే వ్యక్తి దారుణానికి ఒడిగట్టాడు. తన భార్య శోభను దారుణంగా హత్య చేశాడు. కత్తితో ఆమె మెడ కోసి.. మొదటి అంతస్తు నుండి కింద పడేసి హతమార్చాడు. సమాచారం అందుకున్న పోలీసులు.. ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఎల్బి నగర్ డీసీపీ సాయి శ్రీ హత్యకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు. నిందితుడు రాజ్ కుమార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకోని విచారిస్తున్నారు. అయితే కుటుంబ కలహాలే కారణమని పోలీసులు ప్రాథమిక విచారణలో వెల్లడించారు. నిందితుడు రాజ్ కుమార్ హైకోర్ట్ లోని 4 వ గేట్ వద్ద కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. హత్యకు గురైన కానిస్టేబుల్ భార్య శోభ కుటుంబ సభ్యులు, బంధువులు పోలీస్ స్టేషన్ ముందు ఆందోళన దిగారు. గతంలో ఓ పోలీస్ ఉన్నతాధికారి నచ్చచెప్పితేనే కాపురానికి పంపించామని...ఇప్పుడు తమ కూతురిని పొట్టనబెట్టుకున్నారని మృతురాలి తల్లి ఆవేదన వ్యక్తం చేసింది.

## బైక్ కోసం వరుడి మొండిపట్టు

### తాళికట్టకుండా మొండికేసిన వరుడు

### లక్ష చేతిలో పెట్టి తాళి కట్టించిన ఎమ్మెల్యే రసమయి

కరీంనగర్,మే12(ప్రజా మంటలు) : కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని అంబాలపూర్ గ్రామ మాజీ సర్పంచ్ గాజుల మల్లయ్య కుమార్తె వివాహం శుక్రవారం మొలంగూరు శివారులోని లక్ష్మీప్రసన్న ఫంక్షన్‌హాల్‌లో జరిగింది. ఈ సందర్భంగా తీరా తాళికట్టే సమయంలో మామ తనకు బైక్ కొనివ్వలేదని వరుడు అలిగాడు. బైక్ కొనిస్తేనే తాళి కడుతానని మొండికేశాడు. చివరికి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ జోక్యంతో పెళ్లి సజావుగా సాగింది. వివరాల్లోకి వెళితే.. పెళ్లి కోసం చేసిన అలంకరణలతో కళ్యాణమండపం కళకళలాడుతోంది. వధూవరులు ఇద్దరి తరఫు బంధువులు, మిత్రులు భారీ సంఖ్యలో మండపానికి చేరుకుని వేడుకను వీక్షిస్తున్నారు. వధూవరులిద్దరూ వేదికపైకి రావడం.. వధువు తండ్రి వరుడి కాళ్లు కడుగడం.. పెళ్లికొడుకు, పెళ్లికూతరు ఇద్దరికీ జీలకర్ర బెల్లం పెట్టించడం లాంటి కార్యాక్రమాలు అన్నీ ముగిశాయి. ఇక పెళ్లి తంతు వధువు మెడలో వరుడు మూడుముళ్ల వేసే దాకా వచ్చింది. ఇంతలో పెళ్లికొడుకు పెద్ద ట్విస్ట్ ఇచ్చాడు. వధువు తండ్రి తనకు బైక్ కొనిస్తేనే తాళి కడుతా అని భీష్మించుకు కూర్చున్నాడు. ఇప్పటి కిప్పుడు బైక్ అంటే ఎక్కడినుంచి తెవాలని పెళ్లికూతురు తండ్రి తలపట్టుకున్నాడు. పెళ్లికి వచ్చిన బంధుమిత్రుల్లో పెద్దవాళ్లు ఎంత నచ్చజెప్పే ప్రయత్నం చేసినా పెళ్లికొడుకు తాళికట్టేందుకు ససేమిరా అన్నాడు. దాంతో అందరూ ఇక పెళ్లి ఆగిపోతుందనే భావించారు. కానీ, ఈ గొడవ జరుగుతుండగానే మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ వివాహ వేడుకకు హాజరయ్యారు. విషయం తెలుసుకుని బైక్ కోసం వరుడి చేతిలో రూ.లక్ష పెట్టి.. వధువు మెడలో తాళికట్టించారు. దాంతో ఆగిపోతుందను కున్న పెళ్లిని సజావుగా జరిపించిన ఎమ్మెల్యేకు వధూవరులిద్దరి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు కృతజ్ఞతలు తెలిపారు.


## భైంసాలో కేరళ స్టోరీ నిలిపివేత

### పోలీసుల తీరుపై మండిపడ్డ మహిళలు

నిర్మల్,మే12(ప్రజా మంటలు) : నిర్మల్ జిల్లా భైంసాలో 'ది కేరళ స్టోరీ' సినిమా ప్రదర్శనను నిలిపేశారు. శుక్రవారం నుంచి స్థానిక కమల థియేటర్‌లో చిత్ర ప్రదర్శన జరగాల్సి ఉంది. అయితే ఉదయం ఆట ఆరంభమయ్యే సమయానికి ముందు భైంసా పట్టణ పోలీసులు ప్రదర్శన నిలిపి వేయాల్సిందిగా థియేటర్ యాజమాన్యాన్ని ఆదేశించారు. దీంతో వారు సినిమా ప్రదర్శనను నిలిపి వేశారు. అయితే ఈ విషయం తెలుసుకున్న సినిమాను తిలకించేందుకువచ్చిన యువతులు, మహిళలు పోలీసుల తీరును నిరసిస్తూ ఆందోళన చేపట్టారు. దీంతో పోలీసులు ఆందోళనను నిలువరించేందుకు యత్నించారు. సమాచారం అందుకున్న బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షురాలు రమాదేవి పార్టీ శ్రేణులతో కలిసి థియేటర్ వద్దకు చేరుకొని సినిమా ప్రదర్శనను నిలిపివేయడాన్ని వ్యతిరేకిస్తూ ధర్నా చేపట్టారు. హిందూవాహిని మహిళా విభాగం శ్రేణులు సైతం ఆందోళన చేశారు. పోలీసులు వారిని అడ్డుకునేందుకు యత్నించగా.. ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. స్థానికంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పరిస్థితిని గుర్తించిన పోలీసులు.. థియేటర్ సమీపంలోని వ్యాపార సంస్థలన్నింటినీ మూసి వేయించారు. అప్పటికే థియేటర్ లోపలి భాగంలో ఉన్న బీజేపీ (ఃఏఖ), హిందూవాహిని నాయకులు సినిమా ప్రదర్శన చేపట్టేంత వరకు తాము ఇక్కడి నుంచి కదిలేది లేదని అక్కడే భైఠాయించారు. దీంతో థియేటర్ నిర్వాహకులు జిల్లా ఉన్నతాధికారుల నుంచి అనుమతి తీసుకుని సినిమాను ప్రదర్శిస్తామని తెలిపారు.

## మన ఓంకార్ మనకు ఒక యాది అయిన స్థితి ఊహగా కూడా అసాధ్యం

నేడు ఒక యాది సభ : సుందరయ్య విజ్ఞాన భవనం 13వ తేదీ 10 am to 1 pm]




ఒక సజీవ నిత్య సహచర హెచ్చరిక నాకు మనోడు - అడ్డదిడ్డమైన వంకరటింకర్ల మోజు ల వ్యామోహం ల లోకి దొర్లి దొల్లుకుంటూ పోకుండా ఉండటానికి.

మేము మా బడిరోజుల నుంచి 'మనోడిఊపిరి' ఆడిన చివరినాటి చివరిగంట దాకా కలిసి ఉన్నోళ్ళం.

ఎన్నో విషయాల్లో వాటి బహుకోణాల నుండి ఉండే హృదయతపన చిత్రపట ప్రవాహాల ను ది అసంపూర్ణమైనవైనా ది పంచుకుటూ ఆనందం పొందిన క్షణాల తో ఎన్నోసార్లు కడుపునిండిన మహా తృప్తి ఉండేది మాకు నిష్కల్మషత్వం నిండిన మనోడి దృష్టి తో.

సభ వివరాలతో మన ఓంకార్ యొక్క ఫోటో & టెక్స్ట్, ఇక్కడ నేను అమర్చిన కోట్స్‌లో కింద ఉన్నది, మన మిత్రులు సంధ్యనుండి నాకు చేరినై.నాకు తెలిసిన మీకు అందరికీ మీరంత దానికి రాంద్రి అని షేర్ చేస్తున్న.

జై భీం

నమో బుద్ధాయ

"డాక్టర్ ఓంకార్ ఉస్మానియా యూనివర్సిటీ జాగ్రఫీ ప్రొఫెసర్ గా చేసి రిటైర్ అయ్యారు. ఒకటో తేదీన చనిపోయారు. ఆయన సంతాప సభ ఆయన మిత్రులు సుందరయ్య విజ్ఞాన్ భవన్లో 13వ తేదీ 10 am to 1 pm నిర్వహిస్తున్నారు. ఓంకార్ని తెలిసిన వారంతా సభకు తప్పకుండా హాజరు కావాలని విజ్ఞప్తి."



## రూ. 3.50 కోట్ల వ్యయంతో ఫుట్ ఓవర్ బ్రిడ్జి

### అభివృద్ధి పనులకు మంత్రి శ్రీనివాసగౌడ్ శ్రీకారం

మహబూబ్‌నగర్,మే12(ప్రజా మంటలు) : జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ శుక్రవారం భూమిపూజ



చేశారు. ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ వద్ద రూ. 3.50 కోట్ల వ్యయంతో ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారంభించారు.

మహబూబ్‌నగర్ జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ సమీపంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే మహబూబ్ నగర్, కొత్తగంజ్ పోచమ్మ టెంపుల్ సమీపంలో బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఆయా కార్యక్రమాల్లో కార్యక్రమంలో కలెక్టర్ రవి నాయక్, ముడా చైర్మన్ గంజి వెంకన్న, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రహమాన్, టీజీవో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎ సత్యనారాయణ,



జిల్లా అధ్యక్షుడు రాజగోపాల్, జిల్లా కార్యదర్శి బక్క శ్రీనివాసులు, టీజీవో యూనియన్ నాయకులు సహదేవ్, హరికృష్ణ, రంజిత్, పరమేశ్వర్ రెడ్డి, యాదగిరి, టైటస్ పాల్, మధుసూదన్ గౌడ్, సంధ్య, విజయ్, వెంకటయ్య, చెన్నకిష్టన్న, టీఎన్జీవో అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చంద్రా నాయక్, పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు సాయిలు గౌడ్, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు నారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి రఘురాం రెడ్డి, జడ్పీ సీఈఓ జ్యోతి, డీఈఓ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలపై దృష్టి పెట్టాలి

### కెసిఆర్, కెటిఆర్‌కు ఎంపి ధర్మపురి సూచన

### ఎస్ఐ పై కేసు పెట్టడంపై మండిపాటు

జగిత్యాల,మే12(ప్రజా మంటలు) : రైతుల సమస్యల మీద సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ దృష్టి పెట్టాలని ఎంపీ అరవింద్ సూచించారు. ప్రభుత్వం సక్రమంగా పని చేస్తే.. ఒక్క ధాన్యం గింజ కూడా వృధా కాదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్ హౌస్ నుంచి బయటకు రావాలన్నారు. ట్విట్టర్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీని విమర్శించడం మానెయ్యాలని మంత్రి కేటీఆర్‌కు సూచించారు. ఎకరా పంట నష్టంకు రూ. పది వేలు ఏవని సీఎం కేసీఆర్‌ను ఉద్దేశించి అరవింద్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వంపై బీజేపీ ఎంపీ



అరవింద్ మండిపడ్డారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ భార్య ఆత్మ గౌరవం కాపాడుకోలేని



పోలీసులకు రివాల్వర్, ఖాకీ డ్రెస్ ఎందుకని ప్రశ్నించారు. బస్సులో ఉన్న యువతిని ఎస్ఐ భార్య ఏమీ అనలేదని.. బుర్కా వేసుకున్న యువతి ఫిర్యాదు ఇస్తే.. ఆగ మేఘాల మీద స్పందిస్తారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం కరీంనగర్ నుంచి జగిత్యాల వెళుతుండగా టీఎస్ఆర్టీసీ బస్సులో సీటు విషయంలో ఎస్ఐ అనిల్‌కుమార్ భార్య.. షేక్ ఫర్హా అనే మహిళ గొడవ పడ్డారు. ఈ సంఘటన గురించి ఎస్ఐ భార్య.. అతనికి ఫోన్‌లో చెప్పారు. దీంతో బస్సు జగిత్యాలకు చేరుకోగానే ఎస్ఐ.. బస్సును ఆపి.. ఫర్హాను ప్రశ్నించారు. ఈ ఘటనను పర్హా తన మొబైల్ ఫోన్‌లో రికార్డ్ చేస్తుండగా.. ఆమె నుంచి ఫోన్ తీసుకున్నారు. దీంతో పోలీసులు తనపై, తన తల్లిపై దాడి చేసినట్లు షేక్ ఫర్హా ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై విచారణ జరిపిన పోలీస్ ఉన్నతాధికారులు గురువారం ఎస్ఐ అనిల్ కుమార్‌ను సస్పెండ్ చేస్తూ పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

## చిత్రపురి కాలనీలో అక్రమ నిర్మాణాలు

### పోలీసుల సాయంతో కూల్చేసిన జిహెచ్ఎంసి

హైదరాబాద్,మే12(ప్రజా మంటలు) : సినీ కార్మికుల కోసం కేటాయించిన జూబ్లీహిల్స్ చిత్రపురి కాలనీలో అక్రమ ఇళ్లను జీహెచ్ఎంసీ అధి కారులు కూల్చివేసారు .చిత్రపురి కాలనీలో నిబంధనలకు విరుద్ధంగా.. అక్రమంగా నిర్మించిన ఇళ్లను జేసీబీల సాయంతో పడగొట్టారు అధికారులు.శుక్రవారం ఉదయం నుంచి పెద్ద సంఖ్యలో అధికారులు, సిబ్బంది జేసీబీలతో కాలనీలోకి వచ్చాయి. ఇళ్లను కూల్చివేస్తుం డటంతో.. స్థానికులతోపాటు యజమానులు అడ్డుకున్నారు. అన్ని పర్మిషన్లు తీసుకునే నిర్మాణాలు చేపట్టామని వాగ్వాదానికి దిగారు. స్థానికుల నుంచి తీవ్ర నిరసనలు రావటంతో జీహెచ్ఎంసీ అధికారులు పోలీసుల సాయం తీసుకున్నారు. ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్నారు. ఎలాంటి అనుమతులు తీసుకోకుండా అడ్డగోలుగా.. ఇష్టానుసారం నిర్మాణాలు చేపట్టారని.. భవిష్యత్ లో ఇబ్బందులు వస్తాయనే ఉద్దేశంతో అనుమతులు లేని అక్రమ నిర్మాణాలను మాత్రమే కూల్చివేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ క్రమంలో అధికా రులు... బిల్డర్ల మధ్య వాగ్వాదం జరిగింది. కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు, అధికారులు ఏ మాత్రం వెనక్కి తగ్గకుండా అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. వీటిలో చాలా వరకు 80, 90 శాతం నిర్మాణాలు పూర్తయినవే ఉన్నాయి.

## గెహ్లాట్‌కు ఆర్ఎస్ఎస్,బిజెపి ఫోబియా

### నిరాధార వ్యాఖ్యలపై మండిపడ్డ బిజెపి

జైపూర్,మే12(ప్రజా మంటలు) : బీజేపీ, ఆర్ఎస్ఎస్ నేతలను ఫాసిస్టులంటూ రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ చేసిన



వ్యాఖ్యలపై బీజేపీ మండిపడింది. ఆర్ఎస్ఎస్ అంటే గెహ్లాట్‌కు భయమని, అందువల్లే ఆయన ఇలాంటి నిరాధార వ్యాఖ్యలు చేస్తున్నారని రాజస్థాన్ బీజేపీ చీఫ్ సీపీ జోషి అన్నారు. ఆర్ఎస్ఎస్ అంటే గెహ్లాట్‌కు భయమని, అందువల్లే ఆయన ఇలాంటి నిరాధార వ్యాఖ్యలు చేస్తున్నారని రాజస్థాన్ బీజేపీ చీఫ్ సీపీ జోషి అన్నారు. ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు దేశంలో ఎక్కడ విపత్తులు జరిగినా ఒక సైన్యంలా ఎలాంటి వివక్షా లేకుండా సమాజాన్ని రక్షించడానికి కృషి చేస్తున్నారని, కాంగ్రెస్ మాత్రం ఒక కుటుంబానికై అంకితమై చెల్లాచెదురైందని జోషి విమర్శించారు. ఉగ్రవాదులను గౌరవించడం, దేశభక్తులను నిదించడం వల్లే కాంగ్రెస్ పార్టీ పతనావస్థకు చేరిందన్నారు. గెహ్లాట్ ముందుగా తన పార్టీ నేతలే నిరంకుశుడిగా ఆయనను ఎందుకు అంటున్నారో గ్రహించాలని హితవు పలికారు. మేవాడ్ గాంధీగా గెహ్లాట్ తనను తాను చెప్పుకుంటారు. కానీ,అధికారంలో ఉన్న ఐదేళ్లు కుర్చీని కాపాడుకునేందుకే సరిపోయింది. 2023 ఎన్నికల్లో ఓడిపోతామనే భయం ఆయనను పట్టుకుంది.

రాహుల్ గాంధీ దృష్టిలో పడడం కోసమే ఆర్ఎస్ఎస్‌పై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని జోషి విమర్శించారు. మహారాష్ట్ర రాజకీయ సంక్షోభంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో బీజేపీ, ఆర్ఎస్‌లపై గెహ్లాట్ గురువారం విమర్శలు గుప్పించారు. ఆ నేతలు నిరంకుశులని, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక ప్రభుత్వాలను కూలగొట్టారని, రాజస్థాన్‌లో బలమైన ప్రభుత్వం లేకపోయి ఉంటే ఇక్కడా అదే పరిస్థితి వచ్చేదని వ్యాఖ్యానించారు.

## ధాన్యం సేకరణలో మిల్లర్ల దోపిడీ

### అధికారులు పర్యవేక్షిస్తే తెలుస్తుంది:రైతుసంఘం

ఖమ్మం,మే12(ప్రజా మంటలు) : యాసంగి ధాన్యంలో మిల్లర్ల దోపిడీని నియంత్రించాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా నేతలు డిమాండ్ చేశారు. రైతులతో కలిసి కొనుగోలు కేంద్రాలు, మిల్లుల వద్ద ఎదురవుతున్న ఇబ్బందులను పరిశీలించారు. మంత్రి, ఎమ్మెల్యేలు కనీసం రెండురోజులు మిల్లుల వద్ద కూర్చోని ధాన్యం దిగుమతి వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని, మిల్లర్ల దోపిడీని నియంత్రించి రైతులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. క్వింటా



ఒక్కింటికి పదికిలోల ధాన్యం అక్రమ కటింగ్ చేస్తున్న మిల్లర్లను నియంత్రించాలని, ధాన్యం దిగుమతి చేసుకుంటున్న మిల్లుల వద్ద జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని డిమాండ్ చేశారు. యాసంగి సీజన్ వరిధాన్యం కొనుగోలు సందర్భంగా ఒక్క కేజీ కూడా మిల్లర్లు కటింగ్ లేకుండా రైతుల నుంచి ధాన్యం దిగుమతి చేసుకుంటారని అందుకు రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికారులు బాధ్యత తీసుకుంటామని చేసిన ప్రకటనలు ఆచరణలో మచ్చుకు కూడా కన్పించటం లేదని విమర్శించారు. కొనుగోలు కేంద్రాల వద్ద తేమశాతం పరిశీలించి అధికారులు ధ్రువీకరణ చేసిన తర్వాత రైతుకు ఎగుమతి, దిగుమతితో సంబంధం లేదని స్పష్టం చేశారు. ఆమేరకు రాష్ట్ర ప్రభుత్వం, కలెక్టర్ ప్రకటించినప్పటికీ మిల్లర్లు మాత్రం క్వింటా ఒక్కింటికి పదికిలోల కటింగ్ అంగీకరించిన రైతుల ధాన్యాన్ని మాత్రమే దిగుమతి చేసుకొనేందుకు ముందుకొస్తున్నారని ఆక్షేపించారు. కేంద్రాల వద్ద ధాన్యాన్ని రోజులతరబడి కొనుగోలు చేయకుండా తాత్సారం చేస్తున్నారని దీనివల్ల అకాల వర్షాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ధాన్యాన్ని తరుగు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

## ధాన్యం సేకరణకు పటిష్ట చర్యలు

మంచిర్యాల,మే12(ప్రజా మంటలు) : జిల్లాలో ధాన్యం సేకరణకు ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేసుకున్నామని అధికారులు తెలిపారు. వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా ధాన్యం నిల్వ ఉండకుండా కొనుగోలు కేంద్రాలకు తరలించి, అక్కడ నుంచి లారీల ద్వారా రైస్‌మిల్లులకు తరలించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఏ ఒక్క రైతు



నష్టపోకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రైసుమిల్లుల్లో హమాలీల కొరత లేకుండా చూసుకోవాలన్నారు. ఇదిలావుంటే రైసు మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై మంత్రి గంగుల కమలాకర్‌తో చర్చిస్తానని విప్ బాల్క సుమన్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఇబ్బందులు పడకుండా తాగునీరు, నీడ తదితర సౌకర్యాలను కల్పించాలన్నారు. ధాన్యం కొనుగోలు పక్రియలో ప్రభుత్వ నిబంధనలు పాటించాలని సూచించారు. నాణ్యమైన, ఎలాంటి కోత లేకుండా ధాన్యాన్ని తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్‌లలో నమోదు చేయాన్నారు.

## ధాన్యం సేకరణ సజావుగా సాగాలి

రాజన్న సిరిసిల్ల,మే12(ప్రజా మంటలు) : ధాన్యం కొనుగోళ్ల పక్రియను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని అధికారులను ఇప్పటికే ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 200కు పైగా కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని సేకరిస్తున్నామన్నారు. ప్రతీ రోజు తహసీల్దార్లు వారి వారి పరిధిలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేయడంతోపాటు ఏర్పాట్లను పర్యవేక్షించాలని అన్నారు. ధాన్యం కొనుగోళ్లపై సమీక్షిం చారు. ధాన్యం కొనుగోళ్లలో వేగం పెరిగేలా చూడాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్‌మిల్లులకు తరలించే విధంగా చర్యలు తీసు కోవాలని అన్నారు. ధాన్యాన్ని రైస్‌మిల్లులకు తరలించడానికి అవ సరమైన వాహనాలు అందుబాటులో ఉన్నాయా? లేదా? అని వివరాలు తెలుసుకోవాలన్నారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గోనె సంచులు, హమాలీల కొరత లేకుండా చూడాలన్నారు. ధరణి, రెవెన్యూ సమస్యలు, మీ సేవా దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని, పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కోరారు.

## మొక్కజొన్న ధరల్లో పతనం

### ఆందోళనలో రైతన్నలు

నిజామాబాద్,మే12(ప్రజా మంటలు) : మొక్కజొన్న ధరల పతనంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. నాలుగు రోజులుగా వాతావరణంలో వచ్చిన మార్పులను అవకాశంగా మలుచుకున్న దళారులు ధరలను తగ్గిస్తు న్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రబీ సీజన్‌లో



పండిన మొక్కజొన్న క్వింటా ధర రూ. 2250 లకు మొదట్లో కొనుగోలు చేశారు. ఆ తరువాత క్రమేణా ధరలను అమాంతం తగ్గించారు. గాలి దూమారం వస్తుండటంతో రైతులు మొక్కజొన్నను కల్లాలో పోగు చేయడం వాటి పై టార్పలిన్ పట్టాలు కప్పుకోవడానికి నానా అవస్థలు పడుతున్నారు. వ్యాపారులు రైతులలో నెలకొన్న ఆందోళనను ఆసరాగా చేసుకొని ప్రస్తుతం క్వింటా రూ. 1850 లకు కొనుగోలు చేస్తున్నారు. 400 తగ్గుదల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. తూకంలో కూడ మోసాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఒక క్వింటా మొక్కజొన్న తూకం వేస్తే తరుగు కింద 200 గ్రాముల అదనంగా వేసుకునేవారు. ప్రస్తుతం 60 కేజీల బస్తాకు అదనంగా 1200 గ్రాములు అదనంగా కాంటా వేస్తు రైతులను నష్ట పరుస్తున్నారు. 120 కేజీలకు 2 కేజీల 400 గ్రాములు అదనంగా తరుగు తీయడంతో తీవ్రంగా నష్టపోతున్నామన్నారు. మొక్కజొన్న అధిక దిగుబడి సాధించినా ధరల తగ్గుదలతో పాటు తరుగు వలన నష్టం జరుగుతుందని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన జగిత్యాల పట్టణ రజక సంఘ నాయకులు

**జగిత్యాల మే 12 (ప్రజామంటలు):** బిఆర్ఎస్ పార్టీ అమలు చేసే విధి విధానాలకు ఆకర్షితులై శుక్రవారం జగిత్యాల పట్టణానికి చెందిన పట్టణ రజక సంఘం అధ్యక్షుడు పెద్దింటి రాజు, ఈసీ మెంబర్లు బోరగల రాజేశం, బోరగల్ల రాజేష్,



మరిపెల్లి రాజుగంగారం, గంగాధర్, గంగారామ్, శ్రీనివాస్, రవి, లక్ష్మణ్, రాజేష్, రాజేందర్, రాజయ్య, తదితరులను పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. వెంట మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, టెంపుల్ డైరెక్టర్ మరిపెల్లి నారాయణ, కౌన్సిలర్లు కప్పల శ్రీకాంత్, మేక పద్మావతి పవన్ పాల్గొన్నారు.



డాక్టరేట్ పొందిన నేలపోగుల ఎంపిటిసి గుగ్గిల్ల నర్సయ్య ను శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించిన ఆర్.ఎం.పి. డాక్టర్స్ సంఘం, జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మంగ వెంకటేశ్వర్లు

## ఎస్సై అనిల్ కుమార్ పై చేసిన ఆరోపణలు 24 గంటల్లో వెనక్కి తీసుకోవాలి

**సస్పెన్షన్ ఎత్తివేసి వెంటనే విధులకు తీసుకోవాలని యాదవుల డిమాండ్**

**నేడు ఇబ్రహీంపట్నం మండలం బంద్ కు పిలుపు**

**ఇబ్రహీంపట్నం మండల యాదవ సంఘం**

**ఇబ్రహీంపట్నం మే 12 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం యాదవ మండల అధ్యక్షుడు రెబ్బటి రాజేందర్ యాదవ్ మాట్లాడుతూ మొన్న జరిగిన అనిల్ కుమార్ యాదవ్ పై బస్సులో జరిగిన చిన్న గొడవలు ఇద్దరు మహిళల మధ్యన గొడవను పెద్దగా సృష్టించి తప్పు చేయని అనిల్ కుమార్ యాదవ్ ఏలాంటి నోటీసులు ఇవ్వకుండా సస్పెండ్ చేయడం ఒక వర్గానికి కొమ్ము కాయడం చాలా బాధాకరం



ముక్తకంఠంతో మా యాదవులు, నాయకులు ముక్తకంఠంతో ఖండిస్తూ 24 గంటల్లో తనపై చేసిన ఆరోపణలు ఎత్తివేయాలని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ అధికార ప్రతినిధి కొక్కు దేవేందర్ యాదవ్, యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బల్కం మల్లేష్ యాదవ్, అఖిలభారత యాదవ్ మహాసభ జిల్లా అధ్యక్షులు పలుమార్ మల్లేష్ యాదవ్, ఇబ్రహీంపట్నం యాదవ మండల అధ్యక్షుడు రెబ్బటీ రాజేందర్ యాదవ్, పల్లె మీది మహేందర్ యాదవ్, పల్లె మీద స్వామి యాదవ్, గొల్ల కురుమ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు గంగారాం, నాయకులు బొబ్బిలి వెంకటస్వామి యాదవ్, సంఘ శ్రీనివాస్ యాదవ్, జక్కుల తిరుపతి యాదవ్, రాజన్న సిరిసిల్ల జాతీయ ఉపాధ్యక్షులు జడల శ్రీనివాస్ యాదవ్, వీరవేని మల్లేష్ యాదవ్, పోచవేని నాగరాజ్ యాదవ్ వాసం మల్లేష్ యాదవ్ కమ్మినేని తిరుపతి యాదవ్, రాజు యాదవ్, చర్ల తిరుపతి యాదవ్, మ్యాకల మల్లేష్ యాదవ్, నాగుల మనోజ్ యాదవ్, వేల్పుల స్వామి, యాదవ సోదరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ నర్సుల దినోత్సవం

**మహాదేవపూర్ మే 12 (ప్రజామంటలు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ ఆయిలి మారుతి



విధులు నిర్వహిస్తున్న 15 మంది నర్సులకు సన్మానించి వారికి చిరు కానుకలు చీరలను అందించారు ఈ సందర్భంగా జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ మాట్లాడుతూ.... కరోనా కష్టకాలంలో నర్సులు చేసిన సేవలను గుర్తు చేస్తూ పేద ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ చంద్రశేఖర్ హెడ్ నర్స్ బాలామణి, ఫౌండేషన్ జిల్లా ఇంచార్జ్ సంబరాతి పోచన్న, మండల ఇంచార్జ్ అశోక్, కాటారం ఇంచార్జ్ బొగ్గుల నాగరాజు, బల్ల సంపత్, చింతకింది రాజు, మస్కా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కూన వెంకటేశం గౌడ్ రాకతో తెలుగుదేశంలో నూతనోత్తేజం

- సిటీ టీడీపీ తమ్ముళ్ళలో జోష్
- చంద్రబాబు, లోకేశ్ ఆశీస్సులతో ఎన్నికల బరిలో కూన

**సికింద్రాబాద్ మే 12 (ప్రజామంటలు):** హైదరాబాద్ సిటీకి చెందిన సీనియర్ నాయకులు కూన వెంకటేశం గౌడ్ తెలుగుదేశం పార్టీలో చేరడం ఆ పార్టీలో జోష్ పెంచింది. ఆయనతో పాటు తన ఇద్దరు కుమారులు కూడ టీడీపీ తీర్థం పుచ్చుకోవడం సిటీ పొలిటికల్ సర్కిల్లో హాట్ టాపిక్ అయింది. గతంలో టీడీపీలో ఓ వెలుగు వెలిగిన కూన వెంకటేశం గౌడ్ రాజకీయ సమీకరణాలు, తదితర కారణాలలో భాగంగా బీ.ఆర్.ఎస్. లో చేరారు. కార్పొరేషన్ ఛైర్మన్ పదవిని ఇస్తామని చెప్పిన మంత్రి కేటీఆర్, ఎన్నికల తర్వాత ఏరు దాటాకా తెప్ప తగలేసినట్లు ఆ ఊసే ఎత్తకపోవడం, పార్టీలోని నేతల వైఖరి నచ్చకపోవడం, అంతర్గత ప్రజాస్వామ్యం కొరవడంతో బీఆర్ఎస్ లో ఇమడ లేని కూన వెంకటేశం గౌడ్ గత నెలలో విజయవాడలో తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమక్షంలో పసుపు కండువా కప్పుకొన్నారు. తనతో పాటు కుమారులు శ్రవన్ కుమార్ గౌడ్, గౌరీ శంకర్ గౌడ్ లు కూడ తెలుగుదేశంలో చేరారు. కూన తిరిగి తెలుగుదేశం పార్టీలోకి రావడం ఘర్ వాపసీ అని ఆయన అనుచరులు సంబరాలు చేసుకున్నారు.



కూన తెలుగుదేశం పార్టీలో చేరడం సనత్ నగర్ బీ.ఆర్.ఎస్ కు ఎదురుదెబ్బ అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అంతేకాకుండా తెలుగుదేశం పార్టీలో కొనసాగినప్పుడు సిటీలో పార్టీ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన కూన ప్రస్తుతం అదే ఊపు కొనసాగిస్తారని భావిస్తున్నారు.

**లోకేశ్ కు ఆత్మీయుడుగా...**

మాజీ ముఖ్యమంత్రి చంద్రాబాబునాయుడు తనయుడు నారా లోకేశ్ కు ముందు నుంచి కూన వెంకటేశంతో మంచి సంబంధాలు ఉన్నాయని ఆయన అనుచరులు చెబుతున్నారు. ఇటీవల కృష్ణా జిల్లాలో జరిగిన లోకేశ్ పాదయాత్రలో స్వయంగా పాల్గొన్న కూన వెంకటేశం గౌడ్ ఆయనతో హైదరాబాద్ తో పాటు తెలంగాణ రాజకీయ పరిస్థితులు , రాబోవు ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించినట్లు సమాచారం. సిటీలోని శేరిలింగంపల్లి సెగ్మెంట్ నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేయడానికి కూన సిద్దంగా ఉన్నట్లు సమాచారం. ఈ హామీ నేపద్యంలో ఆయన టీడీపీ తీర్థం పుచ్చుకున్నట్లు తెలిసింది. బీసీ గౌడ్ సామాజిక వర్గానికి చెందిన కూన వెంకటేశం గౌడ్ తెలుగుదేశ పార్టీలో చేరడం సిటీలో పొలిటీకల్ హీట్ పెరిగిందని చెప్పవచ్చు. మరోవైపు బీసీ నాయకుడు కూన బీ.ఆర్.ఎస్. వీడటం సనత్ నగర్ లో ఆ పార్టీ ఓట్లకు గండి పడే అవకాశం ఉందని భావిస్తున్నారు.

## ఎస్ఐ అనీల్ పై సస్పెన్షన్ ఎత్తివేయాలి

- అసత్యపు ఆరోపణలతో విచారణ జరపకుండా సస్పెన్షన్..
- వెంటనే విధుల్లోకి తీసుకోవాలి
- రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలకు శ్రీకారం
- ఉమ్మడి జిల్లా గొల్ల కురుమ సంఘ నేతల డిమాండ్

**జగిత్యాల మే 12 (ప్రజామంటలు):** జగిత్యాల రూరల్ ఎస్ఐ అనీల్ యాదవ్ సస్పెన్షన్ వెంటనే ఎత్తివేసి విధుల్లోకి తీసుకోవాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా గొల్ల కురుమ సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జగిత్యాల ప్రెస్ క్లబ్ ఆవరణలో గొల్ల కురుమల సమావేశం అనంతరం ప్రకటన విడుదల చేశారు. బస్సులో ఇద్దరు మహిళల మధ్య జరిగిన వివాదంలో ఎస్.ఐ. అనీల్ తప్పేమిలేకున్నా ఓ వర్గానికి చెందిన అసత్యపు ఆరోపణలతో విచారణ జరపకుండా సస్పెన్షన్ చేయడం బిసి వర్గాలకు, యాదవ కులానికి తీరని అన్యాయమన్నారు. ఈ సంఘటనను యాదవ కులాలు సంఘటితంగా ఖండిస్తున్నాయన్నారు. అనీల్ కు గొల్ల కురుమలందరు అండగా ఉంటామని తిరిగి విధుల్లోకి తీసుకొనే వరకు మా పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఎస్ఐ అనీల్ కు జరిగిన అన్యాయం కేవలం అతనొక్కడికి జరిగిన అన్యాయం కాదని యావత్ హిందూ సమాజంపై జరిగిన కుట్ర పూరిత చర్యగా వారు పేర్కొన్నారు. ఈ సంఘటనపై హిందూ సమాజం, కులాలు రాజకీయాలకు అతీతంగా సంఘటితమై పోరాటం చేయాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం ఒక వర్గం నాయకుల ఒత్తిడితో తీసుకున్న అనాలోచిత నిర్ణయం ప్రభుత్వ ఉద్యోగుల్లో అభద్రతభావానికి దారితీస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అక్రమ సస్పెన్షన్ ను 24 గంటల్లోగా ఎత్తివేసి విధుల్లోకి తీసుకోకుంటే గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రత్యక్ష ఉద్యమ కార్యాచరణ చేపడతామని యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధికార ప్రతినిధి కొక్కు దేవేందర్ యాదవ్, జిల్లా అధ్యక్షులు పలుమారు మల్లేష్



యాదవ్, జిల్లా అధ్యక్షులు బల్కం మల్లేష్ యాదవ్ లు హెచ్చరించారు. వీరివెంట జాతీయ ప్రతినిధులు జడల శ్రీనివాస్ యాదవ్, వాసం మల్లేష్ యాదవ్, కొమ్మన తిరుపతి యాదవ్, గుంటి గంగారాం కురుమ, రాష్ట్ర కార్యదర్శులు బొబ్బిలి వెంకట స్వామి యాదవ్, మనోజ్ కుమార్ యాదవ్, ఉద్యోగ సంఘాల నాయకులు వేల్పుల స్వామి యాదవ్, జాగృతి జిల్లా అధ్యక్షులు గనవెని మల్లేష్ యాదవ్, బైరి మహేష్, బండ మల్లేష్ యాదవ్, కొక్కెర మల్లేష్ యాదవ్, చిర్రం ప్రకాష్, దండవేని గంగమల్లు యాదవ్, అసారి మల్లేష్ యాదవ్ తోపాటు వందల మంది గొల్ల కురుమ కులస్తులు పాల్గొన్నారు.

## యూత్ జోడో బూత్ జోడో సమీక్షా సమావేశం

- హుస్నాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్

**హుస్నాబాద్ మే 12 (ప్రజామంటలు):** హుస్నాబాద్ లో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బీనవేని రాకేష్ ఆధ్వర్యంలో యూత్ జోడో బూతు జోడో సమీక్షా సమావేశ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర యూత్ జోడో బూతు జోడో ఇంఛార్జి శ్రీనివాస్ హాజరై యూత్ జోడో బూతు జోడో కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య వుద్దేశం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ మండలాలలోని ప్రతి గ్రామంలో ఎన్ని బూతులు ఉన్నాయో అన్ని బూతులకు బూత్ స్థాయి వరకు యువజన కాంగ్రెస్ కార్యకర్తలను తయారుచేయడమే యూత్ జోడొ బూతు జోడో యొక్క ముఖ్య ఉద్దేశం అని ప్రతి బూతులో ఈ యూత్ జోడో, బూతు జోడో కార్యక్రమం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రతి యువజన కాంగ్రెస్ కార్యకర్త భాగస్వాములై ప్రజల సమస్యలను తెలుసుకొని వారికి న్యాయం జరిగే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఎండగడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని యువజన కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వన్ బూత్ ఫైవ్ యూత్ అనే నినాదంతో ముందుకు నడవాలని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడుతూ, కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, యువత రాజకీయంగా ఎదగాలంటే అది కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం, రానున్న ఎన్నికల్లో యువత పాత్ర ముఖ్యమని కావున ప్రతీ ఒక్క యువజన కాంగ్రెస్ కార్యకర్త బూత్ స్థాయిలో భాగస్వాములై కాంగ్రెస్ పార్టీ హామీలను ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు



కాంతల శివారెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి మండ సుమన్, సిద్దిపేట నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వహబ్, హుస్నాబాద్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కుమార స్వామి, జిల్లా కార్యదర్శి జవహర్, నియోజవర్గ కార్యదర్శులు పోగుల కుమార్, సతీష్, నియోజకవర్గంలోని మండల అధ్యక్షులు పోచవేని శ్రీశైలం, దూలం శ్రీనివాస్, హుస్నాబాద్ పట్టణ అధ్యక్షులు చెన్న వేణి విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు బాలాజీనగర్‌లో ఉచిత మెగా మెడికల్ క్యాంపు

- ఉదయం 9:00 నుంచి మద్యాహ్నం 2:00 వరకు

**సికింద్రాబాద్ మే 12 (ప్రజామంటలు):** సిటీలోని బాలాజీనగర్ లోని శాంతినగర్ కాలనీలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నేడు మే 13 శనివారం ఉదయం 9:00 నుంచి మద్యాహ్నం 2:00 వరకు కోహెన్స్ లైఫ్ సైన్సెస్ సీ.ఎస్.ఆర్. సహకారంతో ఉచిత మెగా మెడికల్ క్యాంపును నిర్వహిస్తున్నట్లు జనహిత సేవా ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. నారాయణ మల్లారెడ్డి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి చెందిన గైనకాలజీ, జనరల్ మెడిసన్, ఆర్థోపెడిక్, పీడియాట్రిక్స్, డెర్మటాలజీ వైద్య నిపుణులు పేషంట్లకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను కూడ ఇస్తారని వారు పేర్కొన్నారు. బాలాజీనగర్ తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జనహిత సేవా ట్రస్ట్ ప్రతినిధులు కోరారు.



## కూడు, గుడ్డ, నీడ - రాజ్యాంగ హక్కు

**గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీమాసాహెబ్**

**కోరుట్ల టౌన్ మే 13 (ప్రజామంటలు):** పుట్టిన ప్రతి వ్యక్తికి కూడు, గుడ్డ, నీడ రాజ్యాంగం కల్పించిన హక్కు అని తెలంగాణ గిరిజన సంఘము రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీమాసాహెబ్ అన్నారు... నేడు కోరుట్ల పట్టణ శివారులో జంబి వద్ద దాదాపు 32 రోజులుగా ఎర్రటి ఎండలో ఇళ్లస్థలాల కోసం నిరుపేదలు నిర్వహిస్తున్న పోరాట శిబిరాన్ని ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు..ఈ




సందర్భంగా భీమా సాహెబ్ మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు... పెద్దలకు కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములను అప్పనంగా అప్పజెప్తున్న ప్రభుత్వాలు ...పేదలకు 100 గజాల ఇంటి జాగా ఇవ్వడానికి ఎందుకు వెనుకడుగు వేస్తుందని ప్రశ్నించారు. మండుటెండలో పేదలు ఇంత పోరాటం చేస్తుంటే ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. తక్షణమే అర్హులైన పేదలను ఆదుకోవాలని, కేసులు బనాయించడం ఆపివేయాలని, అలా ఆలోచించే ధోరణిని ప్రభుత్వ విరమించుకోవాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు మద్దతుగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కన్వీనర్ జి. తిరుపతి నాయక్, పూలే అంబేద్కర్ నగరం ఇండ్ల స్థలాల పోరాట కన్వీనర్ గుమ్మడి రమేష్, ఇండ్ల స్థలాల పోరాట కమిటీ రజియా సుల్తానా కాసం యశోద, నాగరాజు, పోషన్న, శివ, లోకిని రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో భార్యల ఆత్మగౌరవాన్ని కాపాడుకోలేని పరిస్థితిలో పోలీసులు

**విచారణ, దర్యాప్తు లేకుండా ఎస్సైని సస్పెండ్ చేయడం దారుణం**

**ఎం.పీ. అరవింద్**

**జగిత్యాల రూరల్ మే 12 (ప్రజామంటలు):** లక్ష్మీపూర్ గ్రామంలో ఓ వివాహానికి హాజరైన ఎంపీ అరవింద్ మీడియాతో మాట్లాడుతూ.... రాష్ట్రంలో పోలీసులు వారి భార్యల ఆత్మ గౌరవాలను కాపాడుకోలేని పరిస్థితిలో ఉన్నారని అయితే తెలంగాణ



ప్రభుత్వం పోలీసులకు యూనిఫామ్ మరియు రివాల్వర్లు ఎందుకు ఇచ్చినట్లు అని అన్నారు. అదేవిధంగా ఎస్సై అనిల్ తన భార్య ప్రమాదంలో ఉంది అని ఫోన్ చేయడం ద్వారా సివిల్ డ్రెస్ లో వెళ్లాడు. అక్కడ ఒక బుర్కా మహిళను ఏమి అన్నట్లు ఆధారాలు కానీ వీడియోలు కానీ లేవు. గతంలో గిరిజన మహిళల చీరలను బట్టి పోలీసులు లాగినా వారిపై ఎలాంటి కేసులు లేవు. బిజెపి మహిళలను పోలీసులు ఇగ్గుకుంట వెళ్ళారు. అప్పుడు ఏ ఒక్క పోలీసును ఏమీ అనలేదు. ఇప్పుడు ఒక బుర్కా మహిళ ఇచ్చిన ఫిర్యాదుకు కనీసం విచారణ, దర్యాప్తులు జరగకుండా ఎస్సైని సస్పెండ్ చేయడం చాలా దారుణం అని అన్నారు.

## రామంచలో ఉరి వేసుకుని రైతు ఆత్మహత్య

**ఎస్.ఐ. రాజేష్**

**చిగురుమామిడి మే 12 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండలంలోని రామంచ గ్రామ పంచాయతీ పరిధిలోని వంటకాలపల్లెకు చెందిన మాదుగుల రాజిరెడ్డి (55) ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. రాత్రి తన ఇంట్లో ఫ్యాన్ కు ఉరి



వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అతనికి ముగ్గురు ఆడ కూతుర్లు. వారందరికీ కూడా అప్పులు చేసి మరి పెళ్లిళ్లు చేశాడు. చేతికి అంది వస్తుందనుకున్న వరి పంట అకాల వర్షానికి నేలమట్టం కావడంతో మరింత అప్పులు పెరిగి అప్పులు ఎలా తీర్చాలని అప్పుల బాధ భరించలేక జీవితంపై విరక్తి చెంది ఉరి వేసుకుని చనిపోయాడని అతని భార్య ఉమ పోలీసులకు తెలిపింది. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించా%శీ% అని ఎస్ఐ సముల రాజేష్ తెలిపారు. ఏది ఏమైనా అప్పుల బాధతో పాటు, అకాల వర్షంతో రైతు ప్రాణాలను బలి ఇవ్వాల్సి వచ్చింది. ఈ రైతు కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు పేర్కొన్నారు. ఇప్పటికైనా పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు డిమాండ్ చేశారు.

# కర్నాటక ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠ

## అధికారంపై ఎవరిధీమా వారిదే

### నిర్ణయాత్మక పాత్ర పోషిస్తామన్న జెడిఎస్

### పూర్తి మెజార్టీ సాధిస్తామన్న సిఎం బసవరాజ్ బొమ్మై

**బెంగళూరు,మే 12 (ప్రజామంటలు)**: కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ఉత్కంఠ నెలకొంది. శనివారం ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో ఎన్నికల్లో ఎవరు గెలుస్తారన్న విషయంపై అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మే 10న కర్ణాటకలోని 224 నియోజకవర్గాలకు ఎలక్షన్స్ జరగగా.. అదే రోజులు కొన్ని ఎగ్జిట్ పోల్ ఏజెన్సీలు ఫలితాల అంచనాలను విడుదలచేశాయి. ఈ ఎగ్జిట్ పోల్స్ లో కొన్ని ఏజెన్సీలు హంగ్ ఏర్పడుతుందని చెప్పగా.. హెచ్‌డి కుమారస్వామికి చెందిన జనతాదళ్ (సెక్యులర్) కీలక పాత్ర పోషించడం తో కాంగ్రెస్‌కు స్వల్ప ప్రయోజనం చేకూరుతుందని మరికొన్ని ఏజెన్సీలు సూచిస్తున్నాయి. ఈ సారి జరిగిన ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్, మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడ జేడీ (ఎస్) మధ్య త్రిముఖ పోటీ నెలకొంది.రాష్ట్రవ్యాప్తంగా 36 కేంద్రాల్లో ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం కానుంది, మధ్యాహ్నం నాటికి ఫలితంపై స్పష్టమైన సమాచారం వెలువడే అవకాశం ఉందని ఎన్నికల సంఘం అధికారులు భావిస్తున్నారు. ఇక ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ఎక్కడా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేకించి కౌంటింగ్ కేంద్రాలు, చుట్టుపక్కల ప్రాంతాల్లో పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఫలితాలు వెలువడిన తర్వాత ప్రభుత్వ ఏర్పాటులో తాము ఏ పార్టీకి మద్దతివ్వాలో ఇప్పటికే నిర్ణయించుకున్నామని జనతాదళ్ (సెక్యులర్) జాతీయ అధికార ప్రతినిధి తన్వీర్ అహ్మద్ తెలిపారు. 'ఎవరితో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనేది ఇప్పటికే నిర్ణయించుకున్నామని.. తగిన సమయం వచ్చినప్పుడు ప్రజలకు తెలియజేస్తాం' అని ఆయన తెలియజేశారు. ఇంతకుముందు జేడీ(ఎస్) సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 14నెలల్లోనే విఫలమై.. బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఆ సమయంలో బిజెపి నేత యడియూరప్ప సీఎంగా ఉండగా.. ఆ తర్వాత బసవరాజు బొమ్మై సీఎంగా కొనసాగారు. అయితే కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనాతా పార్టీ విజయానికి ఢోకా లేదని ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై అన్నారు. ముఖ్యమంత్రి ఎవరనేది శాసనసభాపక్షం నిర్ణయిస్తుందన్నారు. రాష్ట్రంలో హంగ్ అసెంబ్లీ వస్తుందంటూ ఎగ్జిట్ పోల్స్ జోస్యాన్ని ఆయన కొట్టివేశారు. హంగ్ అసెంబ్లీకి అవకాశమే లేదు. మేము సునాయాసంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం. ఎన్నికల ఫలితాలు వెలువడే రోజు 141 సీట్లు గెలుచుకుంటామనే ఆనందంలో ఆయనను (డీకే శివకుమార్) ఉండనీయండి. బీజేపీ శాసనసభా పక్షం సమావేశంలో సీఎం ఎవరనేది నిర్ణయిస్తారని బొమ్మై శుక్రవారంనాడు మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. బీజేపీ ఎప్పుడూ ఆపరేషన్ లోటస్‌కు పాల్పడలేదని, అపవిత్ర కూటమికి పాల్పడింది కాంగ్రెస్సే నని మరో ప్రశ్నకు సమాధానంగా బొమ్మై చెప్పారు. ఎవరితో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేసేదీ తాము నిర్ణయిస్తామని జేడీఎస్ చెబుతుండటంపై అడిగినప్పుడు, గతంలోనూ తాను కింగ్‌మేకర్ కాదని, కింగ్ అని కుమారస్వామి చెప్పారని, ఎవరి అంచనాలు వారికి ఉంటాయని అన్నారు.

# వచ్చే ఎన్నికల్లో పొత్తులు పక్కా

## జూన్ నుంచి రాష్ట్రవ్యాప్త పర్యటనలు

### జనసేన పార్టీ నేత పవన్ కళ్యాణ్ పునరుద్ఘాటన

**గుంటూరు,మే 13 (ప్రజామంటలు)**:వచ్చే ఎన్నికల్లో పొత్తు కచ్చితంగా ఉంటుందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. జనసేన పార్టీ త్రిముఖ పోటీలో బలి కావడానికి సిద్ధంగా లేదని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఇంకోసారి తాను ఓడిపోవడానికి కూడా రెడీగా లేనని అన్నారు. కచ్చితంగా పొత్తు పెట్టుకుంటామని చెప్పారు. అంతా గౌరవంగా ఉండి, అన్ని పద్ధతులు బావుంటే కచ్చితంగా జనసేన, టీడీపీ, బీజేపీ పొత్తు పెట్టుకుంటాయని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి అవుతామా లేదా అనేది ఎన్నికలు అయిపోయి ఫలితాలు వచ్చాక సంగతి అని అన్నారు. అంత బలమైన మెజారిటీ ఇచ్చి, మనం పోటీ చేసిన స్థానాల్లో అత్యధిక ఓట్లు వస్తే మనం మాట్లాడేందుకు హక్కు ఉంటుందని చెప్పారు. మంగళగిరిలో నిర్వహిం చిన పార్టీ మండల, డివిజన్ అధ్యక్షుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను జూన్ నుండి రాష్ట్ర వ్యాప్తంగా పర్యటనకు శ్రీకారం చుడతానని చెప్పారు. డిసెంబర్ లో ఎన్నికలు రావొచ్చునని జోస్యం చెప్పారు. ఏపీ భవిష్యత్తు కోసం అలయెన్స్ తప్పనిసరి అని, పొత్తుకు నేను సిద్ధంగా ఉన్నానని, కానీ వారు వద్దనుకుంటే నాకు తెలియదని అన్నారు. తనను ముఖ్యమంత్రి అని నినాదాలు ఇచ్చేవారికి ఒకటే చెబుతున్నాను. జనసేనకు 48 శాతం ఓటింగ్ ఇస్తే, అప్పుడు నేనే సీఎం అవుతాను.అంత ఓటు రానప్పుడు మనం ఎలా అడగగలం అని అన్నారు. ప్రస్తుతం ప్రత్యర్థిని దించడమే తన ప్రైమరీ టార్గెట్ అని అన్నారు. జనసేన పార్టీ మండల, పట్టణ, డివిజన్ అధ్యక్షులతో పవన్ కల్యాణ్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి పవన్ కల్యాణ్ ప్రసంగించారు. పొత్తు పెట్టుకోవడం అనేది పార్టీ ఎదుగుదలకు తోడ్పడు తుందని, దాన్ని తక్కువ అంచనా వేయవద్దని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. తాను ఎమ్మెల్యేలను ఇవ్వలేనప్పుడు సీఎం పదవి అడగలేనని అన్నారు. పొత్తులో ముఖ్యమంత్రి పదవి అనేది ఫలితాల తర్వాత బలాబలాలు, సమీక్షలు చేసి అప్పుడు నిర్ణయించేదని అన్నారు. ప్రస్తుతం ముందున్న లక్ష్యం వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపి, కూటమిని గద్దె ఎక్కించడం అని చెప్పారు. డిసెంబరులో ఎన్నికలు వస్తాయని, ఇకపై తాను జూన్ నుంచి పూర్తిగా ఎన్నికలు లక్ష్యంగానే తిరుగుతానని చెప్పారు. పవన్ కల్యాణ్ సీఎం కావాలని కలల్లో ఉండొద్దని కోరారు. గాల్లో మేడలు కట్టవద్దని చెప్పారు. జనసేన ప్రభుత్వం ఏర్పడాలని తాను కలలు కన్నానని, అందరికీ ఒక అవకాశం ఇచ్చానని అన్నారు. తనను చంద్రబాబు నాయుడు మోసం చేస్తారని అంటున్నారని, ఏ వ్యూహాలు లేకుండా ఇంత దూరం వచ్చేస్తామా అని అన్నారు. కాపులను వైఎస్ఆర్ సీపీ నాయకులు తిట్టినప్పుడు కాపులు వారికి ఎందుకు ఓట్లు వేశారని ప్రశ్నించారు. ఏపీకి ఇప్పుడు కావాల్సింది మంచి నాయకులు కాదని, ప్రజల్లోనే పరివర్తన రావాలని పిలుపు ఇచ్చారు. సర్వస్వం వదులుకున్నా. అవసరం లేదు నాకు, వీళ్లు నడక రాని నా బిడ్డల్ని కూడా తిడతారు. ఇవన్నీ ఎందుకు పడాలి నేను. షూటింగ్ చేసుకుంటే రోజుకు రెండు మూడు కోట్లు సంపాదన నాది. అయినా ఈ రంగంలోకి ఎందుకొచ్చాను.. సుభాష్ చంద్రబోస్, సర్దార్ వల్లభ్ భాయ్, గాంధీజీ, పొట్టి శ్రీరాములు లాంటివారిని చూసి వచ్చాను. ఏపీలో మారాల్సింది నాయకులు కాదు.. ప్రజల్లో పరివర్తన రావాలని పవన్ కల్యాణ్ అన్నారు. రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న వ్యక్తి అధికారంలో ఉంటే అతణ్ని తీసేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉంది. అతను అడ్డగోలుగా సంపాదించి ఆ డబ్బులతో గూండాలను, అధికారులను కొనేసిన వ్యక్తి. అంటూ జగన్‌పై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. ఇంకోసారి అతను సీఎం అయితే ఆంధ్రప్రదేశ్ జీవితంలో కోలుకోలేదు. ఇతను హెలికాప్టర్‌లో వెళ్తుంటే పచ్చని చెట్లను కొట్టించే వ్యక్తి. ఏ కులానికి మంచి చేశాడో చెప్పండి? నాకు ఏ వ్యక్తి మీదా, ఏ పార్టీ మీదా ద్వేషం లేదు. ఇప్పుడు వైఎస్ఆర్ సీపీపైన కూడా లేదు. ఆ ప్రభుత్వం రాష్ట్రానికి ద్రోహం చేస్తుంది కాబట్టి, ప్రత్యర్థి వైఎస్ఆర్ సీపీనే. అందుకే మా ముందున్న కర్తవ్యం వైఎస్ఆర్ సీపీని దింపేయడమే అని పవన్ కల్యాణ్ అన్నారు. నేను పొత్తుకు రెడీ అనేది ప్రకటించాను తప్ప, విధివిధానాలు ఇంకా చర్చించుకోలేదు. మా పార్టీలు ఏం మాట్లాడుకున్నా, ప్రజల మధ్యలోనే మీడియా ముందు అన్నీ ప్రకటిస్తామని అన్నారు. కష్టాల్లో పవన్ గుర్తుకొస్తాడు.. ఎన్నికలప్పుడు మర్చిపోతారు. జనసేన ఉన్నది టీడీపీ నేతను సీఎం చేయడానికి కాదు. ఎంఐఎం పార్టీ 7 స్థానాలకే పరిమితమైనా దాని ప్రాధాన్యత అలాగే ఉంది. మన బలం ఏమిటో మనం బేరీజు వేసుకోవాలి. క్రేన్లతో గజమాలలు వేయడం కాదు.. ఓట్లు వేయండి. పొత్తులను తక్కువగా అంచనా వేయవద్దని పవన్ వ్యాఖ్యానించారు. తాను నటించిన భీమ్లానాయక్ సినిమాను అడ్డుకున్నారని సినిమాను అడ్డుకోవడంతో రూ.30 కోట్లు నష్టం వచ్చిందని పవన్ తెలిపారు. తప్పు చేస్తే కచ్చితంగా నిలదీస్తాం, తాటతీస్తామని హెచ్చరించారు. గుండె దమ్ము లేనివారు రాజకీయాల్లో ఉండకూడదన్నారు. 40 ఏళ్లు పార్టీ నడిపిన, సీఎంగా చేసిన వ్యక్తి గురించే నీచంగా మాట్లాడారని విమర్శించారు. త్రిముఖ పోటీలో బలి కావడానికి జనసేన సిద్ధంగా లేదన్నారు. ఏపీలో కచ్చితంగా పొత్తులు ఉంటాయని, సీఎం ఎవరనేది ఎన్నికల తర్వాత నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

# జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె

- మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయలక్ష్మి సంఘీభావం
- నర్సంపేటలో జూనియర్ కార్యదర్శి 'సోని' ఆత్మహత్య
- ఆత్మశాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం

**జగిత్యాల మే 12 (ప్రజామంటలు)**: రాష్ట్ర వ్యాప్తంగా 15 రోజులుగా సమ్మె చేస్తున్న పంచాయతీ జూనియర్ కార్యదర్శుల సమ్మెలో భాగంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో సమ్మె చేస్తున్న పంచాయితీ జూనియర్ కార్యదర్శులకు సంఘీభావం తెలిపిన జగిత్యాల మాజీ





మున్సిపల్ చేర్ పర్సన్, జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి. ఆమె మాట్లాడుతూ.... పంచాయతీ జూనియర్ కార్యదర్శులు చేస్తున్న సమ్మె న్యాయబద్ధంగా ఉందని, తెలంగాణ రాష్ట్రం వస్తే సమ్మెలు, ధర్నాలు ఉండవని పేర్కొన్న ప్రభుత్వం, గత15 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా జూనియర్ కార్యదర్శులు సమ్మె చేస్తున్నా, బి ఆర్ఎస్ ప్రభుత్వం మొద్దునిద్ర పోతుందని ఎద్దేవా చేశారు. జూనియర్ కార్యదర్శుల సమ్మెకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని పేర్కొన్నారు. చాలీచాలని జీతాలతో కాలం వెళ్లబుచ్చుతున్నారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే జూనియర్ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేస్తామని, అది కాంగ్రెస్ పార్టీ విధానమని పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం గత 8 ఏండ్లుగా ఉద్యోగాలు కల్పించుటలో విఫలం చెందిందని, తెలంగాణలో లక్షలాది నిరుద్యోగుల సమస్యల వల్ల పంచాయతీ జూనియర్ కార్యదర్శుల పోస్టులకు డిగ్రీ అర్హత ఉన్నా, బి.టెక్., యం.ఏ., పీ.జీ. లు ఉన్నవారు కూడా తమ అర్హతకు తక్కువ ఉన్నా, తమ కుటుంబాన్ని పోషించుటకు తమ పెద్దపెద్ద చదువులను కూడా దార పోశారు. పంచాయతీ జూనియర్ కార్యదర్శులు చేస్తున్న సమ్మెకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని ఎవరు ఆత్మహత్యలు చేసుకోవద్దని, ఈరోజు వరంగల్ జిల్లా నర్సంపేటలో సోని అనే జూనియర్ కార్యదర్శి ఆత్మహత్య చేసుకుందని ఆవేదన చెందారు. ఆమెకు ఆత్మశాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఆమె మరణానికి కారణమైన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదింపే సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గాజుల రాజేందర్, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ముంజాల రఘువీర్ గౌడ్, యూత్ నాయకులు, కాలేరు నాగేంద్ర, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ అనిల్ యాదవ్ సస్పెన్షన్

# ఎత్తివేసి విధుల్లోకి చేర్చుకోవాలి

- బీజేపీ నాయకుల డిమాండ్

**కోరుట్ల టౌన్ మే 13 (ప్రజామంటలు)**: కోరుట్ల పట్టణంలో జరిగిన పత్రిక సమావేశంలో బీజేపీ కోరుట్ల నియోజకవర్గ నాయకులు జే.ఎన్. సునీత వెంకట్ మరియు సురభి నవీన్ మాట్లాడుతూ.... మొన్న జగిత్యాల పట్టణంలో ఒక ముస్లిం మహిళ పై రూరల్ ఎస్.ఐ. చేయి చేసుకున్నాడని ఆరోపణ వచ్చినందున ఎటువంటి విచారణ లేకుండ అనిల్ యాదవ్ ను సస్పెండ్ చేయడం సమంజసం కాదని ఈ తెలంగాణ రాష్ట్రం లో రాష్ట్ర ప్రభుత్వం అరాచక పాలన కొనసాగిస్తుందని దుయ్యబట్టారు. వివరాల్లోకి వెళ్తే ఎస్.ఐ. సతీమణి చిన్న పిలవాన్ని ఎత్తుకొని బస్సులో ప్రయాణం చేస్తున్నది. ఒక ముస్లిం మహిళను నేను ఇక్కడ కూర్చుంటాను అని చెప్పి అన్న దానికే ఇంత రాద్ధాంతము చేశారని బిఆర్ఎస్ ప్రభుత్వము లో ఉన్న ఎమ్మెల్యే కార్ కింద బాలుడు పడి మరణించిన ఎటువంటి కేసు విచారణ లేదని తమ పార్టీ వారికీ ఒక న్యాయము మిగితా వారికీ ఇంకొక న్యాయమా? అని బీజేపీ నాయకురాలు ఎద్దేవా చేశారు. ఆ తరువాత సురభి నవీన్ మాట్లాడుతూ.... ఎస్.ఐ. అనిల్ యాదవ్ భార్య బస్సులో ప్రయాణించడమే వారి సహజత్వానికి నిదర్శనమని,ఒక ఇద్దరు మహిళల మధ్య జరిగిన వివాదాన్ని బయటకు లాగారని ఎక్కడో పాత బస్తీ నుంచి ఎంఐఎం ఎమ్మెల్యే వచ్చి ధర్నా చేయడం విడ్డురంగా ఉందని బీఆర్ఎస్ ప్రభుత్వం ఏమైయమ్ చేతిలో కీలు బొమ్మగా మారిందని పోలీస్ శాఖ వారిని ఈ ప్రభుత్వం తమ చెప్పు చేతల్లో పెట్టుకుందని, ఓటు బ్యాంకు రాజకీయాలతో ఒక వర్గాన్ని సంతోషపర్చడానికి ప్రభుత్వం



ప్రయత్నిస్తుందని, జగిత్యాల, నిజామాబాదు జిల్లాలలో ఉగ్రవాదా కార్యకలాపాలు కొనసాగుతున్న ఈ రాష్ట్ర ప్రభుత్వము కళ్ళు మూసుకుందని ఎక్కడో మహారాష్ట్ర పోలీసులు వచ్చి చెపితే కానీ మనకు తెలియలేదని అనిల్ యదవ్ సస్పెన్షన్ ను వెంటనే ఎత్తి వెయ్యాలని లేనిచో బిజెపి పార్టీ ఉద్యమిస్తుందని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ కౌన్సిలర్ మడవేణి నరేష్, బిజేపి నాయకులు సుధవేణి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ నర్సుల దినోత్సవం వేడుకలు

- కరోనా సమయంలో నర్సుల సేవలు గొప్పవి, అమూల్యమైనవి
- మాతా శిశు జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్, రాములు.

**జగిత్యాల మే 12 (ప్రజామంటలు):** కరోనా సమయంలో నర్సుల సేవలు చాలా గొప్పవని, అమూల్యమైనవి. వారు అందించే సేవలు వెలకట్ట లేనివని మాతా శిశు కేంద్రం జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ రాములు అన్నారు. శుక్రవారం మాతాశిశు జిల్లా ఆసుపత్రిలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవం వేడుకలు జిల్లా తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్, పి.ఎం.పి. అసోసియేషన్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సుల వృత్తికి ప్రతీక అయిన ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,ప్రతిజ్ఞ చేశారు. అనంతరం 12 మంది విశిష్ట నర్సులకు, నర్సింగ్ సూపరింటెండెంట్లు లక్ష్మీ, ఫ్లోరెన్స్ లకు విశిష్ట నర్సుల అవార్డులుతో,ఆసుపత్రి సూపరింటెండెంట్ రాములు, రాజా గోపాల చారిలను జిల్లా సీనియర్ సిటీజేన్స్ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, సంఘ ప్రతినిధులు సన్మానించారు. అనంతరం సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ కన్నవాళ్ళు,కట్టుకున్న వాళ్ళు వదలి వెళ్లిన కరోనా సమయంలో స్టాఫ్ నర్సులు, హెడ్ నర్సులు, నర్సింగ్ సూపరింటెండెంట్స్, ఏ.ఎన్.ఎం. లు తమకు కోవిడ్ సోకినా భయపడక జిల్లాలో వందలాదిమందిని ఆరోగ్యంగా ఇంటికి వెళ్లేలా చేశారని కొనియాడారు. పి ఎం.పి.అధ్యక్షుడు రాజా గోపాల్ చారి మాట్లాడుతూ పి.ఎం.పి., సీనియర్ సిటీజేన్స్ సంఘాల ఆధ్వర్యంలో గత 20 ఏళ్లుగా నర్సింగ్ దినోత్సవం లు జరుపుతు, వారి సేవలను



గౌరవిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి , జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, పి.ఎం.పి. అధ్యక్షుడు రాజ్ గోపాల్ చారి, ఆర్.ఎం.ఓ. శ్రీధర్, నర్సింగ్ సూపరింటెండెంట్లు లక్ష్మీ, ఫ్లోరెన్స్,హెడ్ నర్సు దేవిక, సిసి హెచ్. వసంత్, మేల్, ఫీమేల్ స్టాఫ్ నర్సులు, ఆసుపత్రి సిబ్బంది, సీనియర్ సిటీజేన్స్, పి.ఎం.పి. సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలి

- అసెంబ్లీలో మాట్లాడండి అని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి కి వినతిపత్రం

**జనగామ మే 12 (ప్రజామంటలు):** రాష్ట్రంలో ఉన్న పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని, అర్హులైన పేద కార్మికులకు డబుల్ బెడ్ రూమ్ ఇప్పించాలని, ముఖ్యమంత్రితో అలాగే అసెంబ్లీలో మాట్లాడాలని జనగామ శాసనసభ్యులు ముత్తిరెడ్డి రెడ్డి యాదగిరి రెడ్డి కి నాయకులు జనగామలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు. జనగామ జిల్లా కేంద్రంలో మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు పానుగంటి ప్రవీణ్, అధ్యక్షుడు మునిగే కరుణాకర్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున లింగయ్యకి, వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్ తో కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా పానుగంటి ప్రవీణ్ మాట్లాడుతూ.... తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిన తరువాత మున్సిపల్ శానిటేషన్ కార్మికులకు మూడు సార్లు వేతనాలు పెంచిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిది, మేడే సందర్భంగా వెయ్యి రూపాయలు పెంచిన సందర్భంగా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కి, ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి కార్మికులతో మాట్లాడుతూ.... కార్మికుల న్యాయమైన కోరికలను ముఖ్యమంత్రి తో వెంటనే మాట్లాడి సమస్యలను పరిష్కరించే దిశగా సహకరిస్తానని, అర్హులయిన వారికి డబులు బెడ్ రూమ్ ఇప్పించేలా సహకరిస్తానని కార్మికులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తాళ్ళ సురేష్ రెడ్డి, మల్లవరం అరవింద్ రెడ్డి, బండ పద్మ, పడిగిపాటి సుధ, గుర్రం భులక్ష్మి, జూకంటి లక్ష్మీ, పాక రామ, నీల శ్రీజ, మల్లిగారి చంద్రకళ, కో ఆప్షన్ సభ్యులు పానుగంటి రాహేల, మసి ఉర్ రహమాన్, యూనియన్ నాయకులు కోలేపాక ఎల్లయ్య, దాసరి ఉపేందర్, పానుగంటి బాలస్వామి, దేవేంద్ర, వసపోతుల నాగరాజు, పైసా కుమారు, బొట్ల నరసింహ, బొట్ల అశోక్, సోమరావు దేవి ప్రసాద్, షాడ జాని, కర్రె నాగయ్య, ఉడుగుల కుమార్, బోర్ర ఐలయ్య, గొల్లపల్లి నరేందర్ పాల్గొన్నారు.



# రైస్ మిల్లర్ల దోపిడీని అరికట్టాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి

**హుజురాబాద్ మే 12 (ప్రజామంటలు):** అకాల వర్షాల మూలంగా పెద్ద ఎత్తున పంటలు దెబ్బతిన్న రైతన్నను మరింత కుంగదీసే విధంగా రైస్ మిల్లర్లు తమ వరి ధాన్యానికి కోత పెడుతూ కళ్ళముందే నిలువు దోపిడీ చేస్తున్నారని వీరిపై అధికార యంత్రాంగం వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం నాడు ఒక ప్రకటన విడుదల చేశారు. అకాల వర్షాల మూలంగా జిల్లాలో పెద్ద ఎత్తున వరి, మొక్కజొన్న మామిడి, కూరగాయ పంటలు దెబ్బతిని అన్నదాతల ఆక్రందనలు ఒకవైపు కొనసాగుతుండగా ఇదే అదునుగా కొందరు రైస్ మిల్లర్లు తరుగు పేరుతో క్వింటాల్ కు 6 కిలోల నుండి 10 కిలోల వరకు తీస్తున్నారన్నారు. ఇదేమని రైతులు అడిగితే మీ ఇష్టం ఉంటే అమ్మండి



లేదంటే తీసుకెళ్లండి అంటూ సమాధానం ఇస్తున్నారని రైతులు వాపోతున్నారన్నారు.విదిలేని పరిస్థితిలో రైతులు పంటను తెగ నమ్ముకునే దౌర్భాగ్య పరిస్థితి జిల్లాలో ఉందన్నారు. కొనుగోలు సెంటర్లలో కనీస సౌకర్యాలు లేక రైతులు ప్రతినిత్యం ఇబ్బందులు పడుతున్న కనీస సౌకర్యాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. టార్పాలిన్లు, టెంటు, మంచినీటి సౌకర్యం కొనుగోలు సెంటర్లో లేకపోవడం సిగ్గు చేటన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు తేమశాతం ఉన్న కోత మాత్రం తప్పడం లేదన్నారు. సెంటర్లో తూకం వేసిన ధాన్యానికి రైతుకు సంబంధం లేకుండా సెంటర్ నిర్వాహకులే సంబంధిత, కేటాయించబడ్డ మిల్లర్ దగ్గరికి ధాన్యం తీసుకోవాల్సి ఉంది. కానీ సెంటర్ నిర్వాహకులు అందుకు విరుద్ధంగా రైతును మిల్లర్ దగ్గరికి పంపించి బేరమాడుకునే, బతిమిలాడుకునే స్థాయికి తీసుకొచ్చారన్నారు. తరుగు పేరుతో కోత విధించే కొందరు మిల్లర్లపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్, టాస్క్ ఫోర్స్ అధికారులు, సివిల్ సప్లై అధికారులు యుద్ధ ప్రాతిపదికన తనిఖీలు చేసి చర్యలు తీసుకొని రైతాంగానికి న్యాయం చేయాలని వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు.



జగిత్యాల జిల్లాలోని పలు శుభకార్యాలకు స్థానిక ప్రజా ప్రతినిధులతో హాజరైన జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేశ్

# ఆనందనిలయం చిత్రీకరణ భద్రతా వైఫల్యమే

## వీడియో తీసిన రాహుల్ రెడ్డి అరెస్ట్

### సెక్యూరిటీ సిబ్బందిపైనా చర్యలు: ఇవో ధర్మారెడ్డి

**తిరుమల,మే 12 (ప్రజామంటలు):** శ్రీవారి ఆలయంలోకి ఓ భక్తుడు సెల్‌ఫోన్ తో ప్రవేశించి ఆనందనిలయాన్ని చిత్రీకరించడం భద్రతా వైఫల్యమేనని టీటీడీ ఈవో ధర్మారెడ్డి అంగీకరించారు. ఆనందనిలయాన్ని వీడియో తీసిన రాహుల్‌రెడ్డి అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. ఉద్దేశపూర్వకంగానే భద్రతా సిబ్బందిని మభ్యపెట్టి ఆలయంలోకి సెల్‌ఫోన్ తీసుకెళ్లడాన్ని సీసీ కెమెరాల ఫుటేజ్‌లో గుర్తించామన్నారు. అయితే సెల్‌ఫోన్ ఆలయంలోకి ప్రవేశించడం సిబ్బంది నిర్లక్ష్యానికి కూడా కారణం కావడంతో భద్రతాధికారుల నివేదిక మేరకు ఆ సమయంలో విధులు నిర్వహిస్తున్న వారిని సస్పెండ్ చేస్తామన్నారు. తిరుమలలో అత్యాధునిక భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేస్తామన్నారు. రెండు గంటల పాటు శ్రీవారి ఆలయంలో విద్యుత్ సరఫరా లేదనడం అవాస్తవమని కొట్టిపారేశారు. 24 గంటల పాటు తిరుమల లో కరెంట్ ఉంటుందని తెలిపారు. తిరుమలలో సీసీ కెమెరాల వ్యవస్థ పటిష్టంగా ఉండడం వల్లే ఆనంద నిలయాన్ని వీడియో తీసిన వ్యక్తిని గుర్తించగలిగామని పేర్కొన్నారు. త్వరలో ఆధునిక భద్రతా పరికరాలను, స్కానింగ్ యంత్రాల ను ఏర్పాటు చేయడంతో పాటు అదనపు భద్రతా సిబ్బందిని నియమిస్తామని ధర్మారెడ్డి తెలిపారు. తిరుమలలో వేసవి రద్దీ ప్రారంభమయ్యిందని ధర్మారెడ్డి తెలిపారు. శ్రీవాణి, ప్రత్యేక ప్రవేశ దర్శనం, ఎస్ఎస్‌డీ, దివ్యదర్శనం టోకెన్లు కలిపి మొత్తం 55 వేలు కేటాయిస్తున్నామని, సర్వదర్శనంలో రోజుకు 10 నుంచి 15 వేల మందికి మాత్రమే దర్శనం చేయించే అవకాశముందన్నారు. ఈ క్రమంలో దర్శనానికి వచ్చే భక్తులు సహనంతో దర్శనం చేసుకోవాలని కోరారు. మరోవైపు టీటీడీ పేరుతో భక్తులను మోసగిస్తున్న 52 నకిలీ వెబ్‌సైట్లను, 13 నకిలీ మొబైల్‌యాప్‌లను గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. భక్తులు టీటీడీ అధికారిక వెబ్‌సైట్, యాప్‌లోనే దర్శన టికెట్లు, ఆర్జితసేవలు, గదులు బుక్ చేసుకోవాలన్నారు. నకిలీ వెబ్‌సైట్లను గుర్తిస్తే 155257 నెంబరుకు కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. గత నెలలో 20.95 లక్షల మంది శ్రీవారిని దర్శించుకోగా, రూ.114.12 కోట్లు హుండీ కానుకలు లభించాయన్నారు. 1.01 కోట్ల లడ్డూలను విక్రయించామని తెలిపారు.

# కలెక్షన్లలో దూసుకుపోతున్న ద కేరళ స్టోరీ

వివాదాలను సృష్టించినా..విడుదలను అడ్డుకున్నా..మంచి చిత్రాలకు ఢోకా లేదని..ఈ మధ్య విడుదలై విజయం సాధించిన చిత్రం 'ది కేరళ స్టోరీ' నిరూపించింది. భారతీయ చలన చిత్ర పరిశ్రమలో, రాజకీయ పార్టీల్లో చర్చనీయాంశమైంది. కేరళ ప్రభుత్వంతో పాటు ప్రజలు ఈ చిత్రం విడుదల నిలిపేయాలంటూ డిమాండ్ చేశారు. కొన్ని ప్రభుత్వాలు నిషేదం విధించాయి. కొన్ని రాష్ట్రాల్లో అయితే పన్ను రాయితీ కల్పించారు. ఇన్ని వివాదాల నడుమ ఈ చిత్రం ఈ నెల 5న ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఒక వర్గం ప్రేక్షకులు, ప్రభుత్వాల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్త మవుతున్నా ఈ చిత్రం బాక్సాఫీసు వద్ద మంచి భారీ వసూళ్లు సాధిస్తోంది. విడుదలైన తక్కువ రోజుల్లో దాదాపు 80 కోట్లు వసూళ్లు రాబట్టింది. త్వరలోనే వంద కోట్ల క్లబ్‌లో చేరే దిశగా ఈ చిత్రం పరుగులు తీస్తోంది. ఈ నెల 12 నుంచి 37 దేశాల్లో ఈ చిత్రం విడుదల కానుందని నటి అదాశర్మ సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. తాజాగా దర్శకుడు సుదీప్తో సేన్ మరో అప్‌డేట్ ఇచ్చారు. ఇండియాలో ఈ చిత్రాన్ని 60 లక్షలకు పైగా ప్రేక్షకులు వీక్షించారు. ఇంకా ఆదరిస్తూనే ఉన్నారు. ఇప్పుడు కొత్త చాప్టర్ ప్రారంభం కాబోతుంది. 'ది కేరళ స్టోరీ' చిత్రం ఇప్పుడు 40కి పైగా దేశాల్లో విడుదల కానుంది. ఈ సంఖ్య పెరగొచ్చు కూడా. ప్రేక్షకులు చూపించే ఆదరణ, ప్రేమాభి మానాలే దీనికి కారణం. ఇప్పుడు మా బాధ్యత మరింత పెరిగింది' అని సుదీప్తోసేన్ ట్వీట్ చేశారు. ఈ చిత్రంలో ఉన్నికృష్ణన్ పాత్రను పోషించడం బలమైన ముద్ర వేసిందని నటి అదాశర్మ తెలిపారు. ఈ పాత్ర నా గుండెలోతుల్లోకి చొచ్చుకెళ్లింది అని పేర్కొన్నారు. తనపై ప్రేక్షకులు కురిపిస్తోన్న ప్రేమ అపూర్వ మైందని చెప్పారు. అదాశర్మ, సిద్ది ఇద్నానీ కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రానికి సుదీప్తో సన్ తెరకెక్కించారు.



# దహాద్..అద్భుతంగా చేసి సోనాక్షి

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ సోనాక్షి సిన్హా లేటెస్ట్ క్రైమ్ థ్రిల్లర్ వెబ్ సిరీస్ 'దహాద్'.ట్రైలర్ తోనే మంచి హైప్ క్రియేట్ చేసిన ఈ సిరీస్ మొదటి సీజన్ మే 12న అమెజాన్ ప్రైమ్ లో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇక ఈ సిరీస్ కి ప్రేక్షకుల నుండి మంచి స్పందన వస్తోంది. రాజస్థాన్ లోని మండువలో వరుస హత్యలు జరుగుతూ ఉంటాయి. అది కూడా పబ్లిక్ టాయిలెట్స్ లో. ఈ కేసు పోలీసులకి తలనొప్పిగా మారుతుంది. ముందుగా ఈ మరణాలను ఆత్మహత్యలుగా భావిస్తారు కానీ.. తరువాత దీని వెనుక ఒక సీరియల్ కిల్లర్ ఉన్నాడని తెలుస్తుంది. ఈ కేసును ఛేదించడానికి సబ్ ఇన్స్పెక్టర్ అంజలి భాటి(సోనాక్షి సిన్హా) రంగంలోకి దిగుతుంది. మరి ఆ మరణాలు నిజంగా ఆత్మహత్యలేనా? కాకపోతే వారిని ఎవరు ఎందుకు చంపుతున్నారు అనేది మిగిలిన కథ. నటీనటుల విషయానికి వస్తే సబ్ ఇన్స్పెక్టర్ అంజలి భాటిగా సోనాక్షి సిన్హా అద్భుతమైన నటనని కనబరిచింది. అంత దారుణమైన హత్య కేసుని ఛేదించే పోలీస్ పాత్రలో ఆమె ఒదిగిపోయింది. ఇక మరో ముఖ్య పాత్రలో విజయ్ వర్మ నటించాడు. ఆయన పాత్ర కూడా ఈ సిరీస్ లో చాలా కీలకం. అమాయకుడైన ఉపాధ్యాయుడి పాత్రలో నెక్స్ట్ లెవల్ పర్ఫార్మెన్స్ ఇచ్చాడు విజయ్ వర్మ.ఇక మిగతా వారు తమ పాత్రకి న్యాయం చేశారు. దర్శకులు రీమా కగ్తీ మరియు జోయా అక్తర్ కథని నడిపిన తీరు అద్భుతం అని చెప్పాలి. నిజానికి ఇది ఒక సీరియల్ కిల్లర్ కథ. కానీ ఆ కథని నడిపించిన తీరు, అందులో వచ్చే ట్విస్ట్లు ఆడియన్స్ ని మెస్మరైజ్ చేస్తాయి. మొత్తం 8 ఎపిసోడ్స్ ఉన్న ఈ సిరీస్.. ఆద్యాంతం అలరిస్తుంది. కథనం అంత గ్రిప్పింగ్ గా ఉంటుంది. నెక్స్ట్ ఎం జరుగుతుంది అనే ఉత్కంఠని రేకెత్తించడంలో దర్శకులు సూపర్ సక్సెస్ అయ్యారు. రివ్యూ రేటింగ్ లో 4 పాయింట్స్ సాధించిన ఈ సిరీస్ అమెజాన్ ప్రైమ్ లో హిందీలో ఉంది వీలుంటే మీరు ఒక లుక్కేయండి ఖచ్చితంగా నచ్చుతుంది.





# త్వరలో టైగర్ నాగేశ్వర రావు మూవీ ఫస్ట్ లుక్

### రవితేజ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్ చెప్పిన మేకర్స్

మాస్ మహారాజా రవితేజ ఫ్యాన్స్‌కి గుడ్ న్యూస్. టైగర్ నాగేశ్వర రావు మూవీ నుండి అదిరిపోయే అప్డేట్ ఇచ్చారు మేకర్స్. వంశీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీ దసరా కానుకగా అక్టోబర్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే తాజాగా ఈ సినిమా నుండి రవితేజ ఫస్ట్ లుక్ రిలీజ్ చేయనున్నట్టు ప్రకటించారు మేకర్స్. ఈమేరకు అఫీషియల్ అనౌన్స్ మెంట్ కూడా ఇచ్చారు. 'మాస్ మహారాజా సంభవం లోడింగ్.. టైగర్ నాగేశ్వర రావు ఫస్ట్ లుక్, రవితేజ ఫ్యాన్స్ గర్వపడేలా ఉంటుంది. అతి త్వరలో ఫస్ట్ లుక్‌ను కూడా రిలీజ్ చేస్తామని అనౌన్స్ చేశారు. దీంతో.. రవితేజ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఇదిలా ఉంటే.. రిజల్ట్‌తో సబంధం లేకుండా వరుస సినిమాలతో దూసుకుపోతున్నాడు రవితేజ. ఈ క్రమంలో పారితోషికం కూడా డబల్ చేశాడని సమాచారం. రవితేజ టైగర్ నాగేశ్వర రావు తర్వాత 'ఈగల్' మూవీ చేస్తున్నాడు. కలర్ ఫొటో డైరెక్టర్ సందీప్ రాజ్ తో కూడా ఒక సినిమా ఎ÷-లాన్ చేస్తున్నాడు. ఈ రెండు సినిమాల కోసం ఏకంగా 25 కోట్లు డిమాండ్ చేస్తున్నాడట రవితేజ. ఇక రవితేజ గత చిత్రం రావణాసుర బాక్సాఫీస్ దగ్గర భారీ డిజాస్టర్ గా నిలిచింది. అయినా కూడా ఇండస్ట్రీలో రవితేజ క్రేజ్ మాత్రం అస్సలు తగ్గడంలేదు. ఆయనతో సినిమాలు చేయడానికి నిర్మాతలు క్యూ కడుతున్నారు. అంత భారీ ఫ్లాప్ తరువాత కూడా ఈ రేంజ్ లో రెమ్యూనరేషన్ డిమాండ్ చేయడం, దానికి మేకర్స్ కూడా ఒప్పుకోవడం అంటే మామూలు విషయం కాదు. ఈ రెండు సినిమాలు కూడా హిట్ అయితే.. రవితేజ క్రేజ్ పాన్ ఇండియా లెవల్ కు చేరడం ఖాయం.

# సింహాద్రి రీ రిలీజ్‌కు ప్లాన్


### ఎన్టీఆర్ ఫ్యాన్స్ రచ్చ

యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ రచ్చ రచ్చ చేస్తున్నారు. ఇప్పటికే సోషల్ మీడియాలో దుమ్ము రేపుతున్నారు. ఎక్కడ చూసినా ఒకటే పేరు ఎన్టీఆర్, ఎన్టీఆర్, ఎన్టీఆర్. ఈ హంగామా చూసిన మిగతా హీరోల ఫ్యాన్స్ ఈ క్రేజ్ ఏంటి సామీ అని అవాక్కవుతున్నారు. మే 20 ఎన్టీఆర్ బర్త్ డే కావడంతో.. సోషల్ మీడియాలో ఎన్టీఆర్ హాష్ ట్యాగ్ ని ట్రెండ్ చేస్తున్నారు. ఎన్టీఆర్ ఫోటోస్, వీడియోస్ ఇలా ఎదో ఒకటి ట్రెండ్ చేస్తూ మే నెల మొత్తం సోషల్ మీడియాని కబ్జా చేసేసారు. ఈ రచ్చని రెట్టింపు చేస్తూ.. సింహాద్రి సినిమాని రీరిలీజ్ ను కూడా ప్లాన్ చేశారు. ఇక ఇప్పటివరకూ ఏ రీరిలీజ్ మెయింటైన్ చెయ్యనంత హైప్ ని సొంతం చేసుకుంది ఈ సినిమా. ఎన్టీఆర్, రాజమౌళి కాంబినేషన్ నుంచి వచ్చిన ఈ మూవీ మాస్ ఫీస్ట్ ని మళ్లీ థియేటర్ లో ఎంజాయ్ చెయ్యడానికి ఫాన్స్ రెడీ అయ్యారు. కేవలం ఓవర్సీస్ లోనే 100 స్క్రీన్ లో సింహాద్రి రీరిలీజ్ అవుతుంది అంటే.. క్రేజ్ ఏ రేంజ్ లో ఉందో అర్థం చేసుకోవచ్చు. సింహాద్రి రీరిలీజ్ కి ఇంకా వారం సమయం ఉంది. కానీ.. ఈలోపే బుకింగ్స్ ఓపెన్ అవ్వడం, కంప్లీట్ అవ్వడం కూడా జరిగిపోయింది. మరీ ముఖ్యంగా ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లో సింహాద్రి రీరిలీజ్ కోసం ఏర్పాటు చేసిన ఆరు షోస్ ఇప్పటికే హౌజ్ ఫుల్స్ అయిపోయాయి. దీంతో.. ఈ సినిమా రీరిలీజ్ కలెక్షన్స్ లో కొత్త రికార్డ్స్ క్రియేట్ చేయడం ఖాయం అని ట్రేడ్ వర్గాల నుండి వినిపిస్తున్న మాట. మరి ఎన్టీఆర్ ఫాన్స్ క్రియేట్ చెయ్యబోయే కొత్త బాక్సాఫీస్ రికార్డ్స్ ఏ స్థాయిలో ఉంటాయో చూడాలంటే మే 20 వరకు ఆగాల్సిందే.



# అధర్వ నుంచి రింగరింగా రోజా..ప్రోమో

కార్తీక్ రాజు టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం 'అధర్వ' క్రైమ్ థ్రిల్లర్ జోనర్‌లో వస్తున్న ఈ చిత్రాన్ని మహేష్‌రెడ్డి డైరెక్ట్ చేస్తున్నాడు. సిమ్రన్ చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే రవితేజ లాంఛ్ చేసిన టైటిల్ లోగో, మోషన్‌పోస్టర్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. తాజాగా ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్‌ను విడుదల చేశారు మేకర్స్. రింగా రింగా రోజే అంటూ సాగే సాంగ్ ప్రోమోను లాంఛ్ చేశారు మేకర్స్. హీరోయిన్‌ను ఫాలో అవుతూ హీరో పాడుకుంటున్న పాట మ్యూజిక్ లవర్స్ ను ఇంప్రెస్ చేసేలా ఉండబోతున్నట్టు ప్రోమోతో తెలిసిపోతుంది. కిట్టు విస్సా ప్రగడ రాసిన ఈ పాటను జావెద్ అలీ పాడాడు. రాజ్ కృష్ణ కొరియోగ్రఫీ చేశాడు. శ్రీచరణ్ పాకాల బ్యూటీఫుల్ ట్యూన్స్ రెడీ చేసినట్టు తాజా ప్రోమో చెబుతోంది.



నూతలపాటి నరసింహం, అనసూయమ్మ సమర్పణలో తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కిస్తున్నారు. ఇప్పటి వరకు వచ్చిన క్రైమ్ థ్రిల్లర్ సినిమాలతో పోల్చితే డిఫరెంట్ ఫీల్ అందించేలా.. ఉత్కంఠ రేకెత్తించే స్టోరీ, స్క్రీన్‌ప్లే, సస్పెన్స్ ఎలిమెంట్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు ఇప్పటికే దర్శకుడు హింట్ ఇచ్చేశాడు.

# లైగర్ మూవీతో భారీగా నష్టపోయాం

### ఆదుకోవాలంటూ ఎగ్జిబిటర్ల ఆందోళన

లైగర్ సినిమా విషయంలో తమకు జరిగిన నష్టానికి తగిన న్యాయం చేయాలని కోరుతూ తెలంగాణ ఎగ్జిబిటర్స్ అండ్ లీజర్స్ అసోసియేషన్ ఫిలిం ఛాంబర్ ముందు శుక్రవారం నిరవధిక దీక్షకు దిగింది. ఈ విషయంలో తమకు న్యాయం జరిగే వరకు దీక్ష కొనసాగుతుందని తెలంగాణ ఎగ్జిబిటర్స్ అండ్ లీజర్స్ అసోసియేషన్ తెలిపింది. సినిమాపై ఉన్న హైప్ కారణంగా అధిక ధరకు కొన్నామని, తీరా చూస్తే మూవీ డిజాస్టర్ కావడంతో తాము పెట్టిన ఖర్చులో సగం కూడా రాలేదని, ఎలాగైనా తమను ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే.. ఈ దీక్షపై లైగర్ మూవీ నిర్మాత, దర్శకుడు పూరి జగన్నాథ్ ఇప్పటివరకు స్పందించలేదు. ఇక లైగర్ మూవీ 2022లో ప్రేక్షకుల ముందుకు వచ్చి భారీ డిజాస్టర్ గా నిలిచింది. విజయ్ దేవరకొండ హీరోగా వచ్చిన ఈ సినిమా 200 కోట్ల బ్జడెట్ తో పాన్ ఇండియా లెవల్లో తెరకెక్కింది. కానీ రిలీజ్ తరువాత ఈ సినిమాకి మినిమమ్ కలెక్షన్స్ కూడా రాలేదు. దీంతో చాలా చోట్ల ఎగ్జిబిటర్స్ నష్టపోయారు. అయితే లైగర్ రిలీజ్ సమయంలోనే ఈ విషయంలో కొంత వివాదం జరిగింది. దానికి పూరి జగన్నాథ్ కూడా సానుకూలంగానే స్పందించారు. అది అక్కడితో ముగిసిపోయింది అనుకున్నారు అంతా. కానీ తాజా పరిణామంతో.. ఆ సమస్య ఇంకా ఓ కొలిక్కి రాలేదని అర్థమయింది. మరి ఈ ఇష్యూపై ఫిలిం ఛాంబర్ కానీ, పూరి జగన్నాథ్ కానీ ఎలా స్పందిస్తారో చూడాలి.





# సానబెట్టే కొద్ది చురకత్తిలా రష్మిక!

సానబెట్టే కొద్ది కత్తి పదును పెరుగుతుంది. చురకత్తిలా తయారవుతుంది. పనిచేసే కొద్ది అనుభవం వస్తుంది. ఎదురు దెబ్బలు తగిలే కొద్ది రాటు దాలేతాం. నేషనల్ క్రష్ బ్యూటీ రష్మిక మందన కూడా ఇప్పుడలాగే తయారైంది. కన్నడ నటిగా తెరంగేట్రం చేసిన బ్యూటీ పాన్ ఇండియాలో ఫేమస్ అయిందంటే? దాని వెనుక ఎంతో కృషి.. పట్టుదల ఉంది. ఎదిగే క్రమంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంది. డే బై డే షైన్ అవుతూ నటిగా బాలీవుడ్ వరకూ ఎదిగింది. ప్రతికూలమైన అనుభవాలతో అప్పుడప్పుడు బాధపడినా ఏకాగ్రతతో మెలగడం మాత్రం ఎప్పుడూ మరువలేదు. తాజాగా అమ్మడి ముందుకు ఇలాంటి ఓ ప్రశ్న వెళ్తే ఆసక్తికర సమాధానం ఇచ్చింది. కెరీర్ ఆరంభం రోజులతో పోలిస్తే మీలో ఎలాంటి మార్పులు చోటు చేసుకున్నాయని ప్రశ్నిస్తే ఇలా స్పందించింది. సవాళ్లను ఎదుర్కోవడం అలవాటు చేసుకుంటే ఏదీ పెను సమస్యగా అనిపించదు. కెరీర్ ఆరంభంలో చిన్న చిన్న సమస్యలే పెద్ద కష్టాలుగా అనిపించేవి. కానీ అనుభవాలు నా దృక్కోణాన్ని మార్చేసాయి. ఆలోచించి అడుగులేస్తే ప్రతీ సమస్యకి పరిష్కారం ఉంటుంది. క్రమ పద్దతిలో పనిచేయడం అలవాటు చేసుకున్నా. దాంతో సగం సమస్యలు తగ్గాయి. వరుసగా సినిమాలు చేస్తున్నప్పుడు అలసటగా అనిపించేది. కానీ ఇప్పుడు పలు భాషల్లో పనిచేస్తున్నా. ప్రయాణాలు.. చిత్రీకరణ లో ఇది వరకటి కంటే బిజీగా గడుపుతు న్నా. కొత్త సవాళ్లు ఎదురయ్యే కొద్ది ఒకప్పటి సమస్యలు అస్సలు సమస్యల్లాగే కనిపించలేదు. పనిచేసే కొద్ది ఉత్సాహం పెరుగుతుంది. ఇంకా పనిచేయాలనిపిస్తుంది. జిమ్.. యోగా వంటివి నా మార్పులో కీలక పాత్ర పోషించాయి. ఎలాంటి విషయాన్ని అయినా బ్యాలెన్స్ గా తీసుకోవడం అలవాటు చేసుకున్నా' అని తెలిపింది. ప్రస్తుతం రష్మిక 'పుష్ప-2'లో నటిస్తోంది. అలాగే బాలీవుడ్ లో రణబీర్ కపూర్ సరసన 'యానిమల్' లో నటిస్తోంది. తాజాగా మరో హిందీ సినిమాలో అవకాశం వచ్చినట్లు సమాచారం. అనీష్ బజ్మీ దర్శకత్వంలో షాహిద్ కపూర్ హీరోగా ఓ చిత్రాన్ని తెరకెక్కించడానికి రంగం సిద్ధం చేస్తున్నారు.

# 90 కోట్ల విరూపాక్షకు జీరో షేర్

సుప్రీమ్ హీరో సాయి ధరమ్ తేజ్ నటించిన తాజా చిత్రమే 'విరూపాక్ష'. కార్తీక్ దండు అనే నూతన దర్శకుడు తెరకెక్కించిన ఈ మూవీ హర్రర్ థ్రిల్లర్గా మూడు వారాల క్రితమే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆరంభంలోనే దీనికి తెలుగులో మంచి టాక్ వచ్చింది. ఫలితంగా ఈ చిత్రానికి కలెక్షన్లు పోటెత్తాయి. తద్వారా సాయి తేజ్ మూవీ వారంలోనే టార్గెట్ను చేరి హిట్ అయింది. వాస్తవానికి సాయి ధరమ్ తేజ్ నటించిన 'విరూపాక్ష' చిత్రాన్ని పాన్ ఇండియా రేంజ్లో తెలుగు తమిళం హిందీ మలయాళం కన్నడ భాషల్లో విడుదల చేయాలని అనుకున్నారు. కానీ అనివార్య కారణాలతో ముందుగా మన భాషలోనే రిలీజ్ చేశారు. ఇక్కడ హిట్ అవడంతో మే 5వ తేదీన తమిళం మలయాళం హిందీ భాషల్లోనూ ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చారు. తెలుగు రాష్ట్రాల్లో భారీ వసూళ్లతో రికార్డులు తిరగ రాసిన 'విరూపాక్ష' చిత్రానికి తమిళం మలయాళం హిందీ భాషల్లో మాత్రం ఆశించిన రీతిలో స్పందన లభించడం లేదు. ఫలితంగా ఈ చిత్రం అక్కడ నిరాశజనక వసూళ్లతోనే నడుస్తోంది. ముఖ్యంగా 7వ రోజైన గురువారం అయితే ఈ చిత్రానికి ఆ భాషల్లో జీరో షేర్ వచ్చింది. అంటే ఒక్క లక్ష కూడా వసూలు కాలేదన్న మాట. ఇలా ఈ మధ్య కాలంలో పాన్ ఇండియా రేంజ్లో విడుదలైన ఏ తెలుగు సినిమా కూడా 'విరూపాక్ష' చిత్రం మాదిరిగా 7వ రోజే జీరో షేర్ను తెచ్చుకోలేదని ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి. దీంతో ఇంత సంచలన విజయాన్ని నమోదు చేసుకున్న ఈ మూవీ.. రచ్చ మత్రం గెలవలేకపోయింది. ఈ ఫలితంతో చిత్ర నిర్మాతలు సైతం షాక్లో ఉన్నారనే గుసగుసలు వినిపిస్తోన్నాయి.'విరూపాక్ష' తెలుగు వెర్షన్ మాత్రం మూడు వారాల్లోనూ సత్తా చాటింది. ఇలా ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా రూ. 90 కోట్లకు పైగా గ్రాస్తో పాటు రూ. 46 కోట్లకు పైగా షేర్ను వసూలు చేసింది. తద్వారా రూ. 23 కోట్లకు పైగా లాభాలను కూడా సొంతం చేసుకుంది. ఇంతటి ఘన విజయాన్ని అందుకున్న ఈ చిత్రం వేరే భాషల్లో జీరో షేర్ తెచ్చుకోవడం అందరినీ షాక్కు గురి చేస్తోంది.



PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com